# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 16, ఏప్రిల్ 2026 | 16 పేజీలు






## ఏళ్ల భూ సమస్యల పరిష్కారానికి

# అడుగులు



మల్లంపల్లి, ప్రభాతవార్త: ములుగు జిల్లాలోని రామచంద్రపురం రెవిన్యూ శివారులో 10,580ఎకరాలలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు చెక్ పెట్టే దిశగా భారీ స్థాయిలో భూ సర్వే పనులు జోరుగా సాగుతున్నాయి. పట్టాల లేమితో ఇబ్బందులు పడుతున్న రైతులకు స్పష్టమైన హక్కులు కల్పిం చాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా భూ సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి.

- రైతులకు పట్టాల మోక్షం..
- రామచంద్రపురంలో 10,580 ఎకరాల్లో భూ సర్వే
- యుద్ధ ప్రతిపదికన కొనసాగుతున్న సర్వే
- జులై నెలలో పట్టాల పంపిణీకి కసరత్తు
- ఆశాభావం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

2లో



## యథేచ్ఛగా మాంసం
# విక్రయాలు

**కొరవడిన అధికారుల నిఘా.. కలుషితమవుతున్న మాంసం అనారోగ్యం పాలవుతున్న ప్రజలు**

పరకాల ప్రభాతవార్త : పరకాల పట్టణంలో మాంసం విక్రయాలపై అధికారుల పర్యవేక్షణ లోపిస్తోంది. దీంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పశువైద్యులు, మునిసిపాలిటీల పర్యవేక్షణలో కొనసాగాల్సిన విక్రయాలపై పట్టింపు కరువైంది. దీంతో ఎవరికి వారే దుకాణాల ముందు గొర్రెల, మేకలను వధిస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. జీవాలు ఆరోగ్యకరమైనవా? లేదా అనేది పరీక్షించకుండానే ఇష్టారాజ్యంగా వధిస్తూ మాంసం విక్రయాలు చేపడుతున్నారు.వధశాలలో జీవాలను వధించి పరిశుభ్రమైన ప్రాంతాల్లోని దుకాణాల్లో విక్రయించాల్సి ఉన్నప్పటికీ అలాంటిదేమీ పాటించడం లేదు.కొందరు విక్రయదారులు దుకాణాల్లో విక్రయించగా మరి కొంతమంది రోడ్లపై, మురుగు కాలువలపక్కన, దుమ్ముధూళి, అపరిశుభ్ర వాతావరణంలో విక్రయాలు చేపడుతున్నారు.

2లో

## ప్రమాదాల నివారణపై
# ఫోకస్

- ప్రమాదాల నివారణ కమిటీల ఏర్పాటు
- ప్రమాదాలకు దారితీస్తున్న అతివేగం, నిర్లక్ష్యం
- హెల్మెట్ ధరించాలంటున్న పోలీసులు
- మూల మలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలి
- అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండడంతో నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కూడా చేయిస్తున్నారు. జరుగుతున్న ప్రమాదాలు అందరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పది కాలాలపాటు బ్రతకాల్సిన వారు అనుకోని రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారు. కొందరు తీవ్ర గాయాల పాలై వికలాంగులుగా మారుతున్నారు. దీంతో పరిస్థితులను గమనిస్తున్న పోలీస్ శాఖ ప్రమాదాల నివారణ పై దృష్టి సారించింది. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.



2లో



## సరస్వతి పుష్కర పనులు పరిశీలన..

నెలాఖరులోగా పూర్తి చేయాలి కలెక్టర్ రాహుల్ శర్మ..

మహాదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త : మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి పుష్కర ఘాట్ వద్ద పుష్కరాల పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు, బుధవారం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్, మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు.

2లో

### ఏళ్ల భూ సమస్యల
# పరిష్కారానికి అడుగులు...

రైతులకు పట్టాల మోక్షం..

రామచంద్రపురంలో 10,580 ఎకరాల్లో భూ సర్వే.

యుద్ధ ప్రతిపదికన కొనసాగుతున్న సర్వే.

జులై నెలలో పట్టాల పంపిణీకి కసరత్తు.

ఆశాభావం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** ములుగు జిల్లాలోని రామచంద్రపురం రెవిన్యూ శివారులో 10,580ఎకరాలలో ఏళ్ల తరబడి కొనసాగుతున్న భూ వివాదాలకు చెక్ పెట్టే దిశగా భారీ స్థాయిలో భూ సర్వే పనులు జోరుగా సాగుతున్నాయి. పట్టాల లేమితో ఇబ్బందులు పడుతున్న రైతులకు స్పష్టమైన హక్కులు కల్పించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదేశాల మేరకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రత్యేక గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగా భూ సమస్యలకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి.

**10,580 ఎకరాలలో భూ సర్వే పనులు..**

మల్లంపల్లి మండలం లోని రామచంద్రపురం శివారులో మొత్తం 10,580 ఎకరాల విస్తీర్ణంలో భూ సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందుకోసం సర్వేయర్లు లైసెన్స్ సర్వేయర్లు ఆర్ఐలు, జిపిఓ లు సుమారు 60 మంది సిబ్బందిని నియమించారు.రెవిన్యూ శివారు ను మొత్తం 9 సెక్టార్‌లుగా విభజించి,ప్రతి సెక్టార్ కు ఒక సర్వే బృందాన్ని నియమించారు.ప్రతి సర్వే బృందం రోజుకు 100 ఎకరాలను సర్వే చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నా రు. రోజుకు సుమారు 500 ఎకరాల మేర సర్వే చేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 4 వేల ఎకరాల సర్వే పూర్తి అయింది. మిగిలిన భూభాగంలో కూడా త్వరితగతిన సర్వే పూర్తి చేసి, అర్హులైన రైతులకు పట్టాలు అందజేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు.క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి ఎక్కడా లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



**యుద్ధ ప్రతిపాదికన సర్వే పనులు..**

భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన సర్వే పనులను కొనసాగిస్తున్నారు. ప్రత్యేక ప్రణాళికతో సిబ్బందిని విభజించి క్షేత్రస్థాయిలో వేగంగా కొలతలు చేపడుతున్నారు. రోజువారీ లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతు ఈ ప్రక్రియలో ఇప్పటికే 4వేల ఎకరాలలో గణనీయమైన పురోగతి సాధించారు. ఎక్కడా ఆలస్యం లేకుండా సర్వే పూర్తి చేసి, రైతులకు పట్టాలు అందజేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు.కొన్ని చోట్ల సరిహద్దు వివాదాలు, పాత రికార్డుల లోపాలు అడ్డంకిగా మారుతున్నప్పటికీ, వాటిని తక్షణమే పరిష్కరించే ప్రయత్నాలు చేస్తున్నారు. రైతుల సమక్షంలోనే కొలతలు చేపట్టి పారదర్శకంగా సర్వే చేపడుతున్నారు.మిగిలిన సర్వే పనులు పూర్తి చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితే భూమిపై స్పష్టత రావడంతో పాటు రైతులకు చట్టబద్ధ హక్కులు లభించి, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు సులభంగా అందే అవకాశముంది.

**జూన్-జూలైలో పట్టాల పంపిణీకి కసరత్తు.....**

భూ సర్వే పనులు పూర్తికి చేరువవుతున్న నేపథ్యంలో జూన్-జూలై నాటికి సర్వే పనులు పూర్తి చేసి పట్టాల పంపిణీ చేపట్టేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన రైతులను గుర్తించే పనులను సమాంతరంగా కొనసాగిస్తున్నారు.సర్వే చేసిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఎలాంటి లోపాలు లేకుండా పట్టాలు అందజేయాలనే లక్ష్యంతో రికార్డులను పరిశీలిస్తూ తుది ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వే పూర్తి కాగానే రైతులకు హక్కుల పత్రాలు అందజేసే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.దీంతో అన్నదాతలు ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఏళ్ల సమస్యలకు ఇప్పుడు పరిష్కారం దొరకబోతుందనే నమ్మకంతో ఎదురుచూస్తున్నారు.

---



# యథేచ్ఛగా మాంసం విక్రయాలు

కొరవడిన అధికారుల నిఘా

కలుషితమవుతున్న మాంసం

అనారోగ్యం పాలవుతున్న ప్రజలు

**పరకాల ప్రభాతవార్త :** పరకాల పట్టణంలో మాంసం విక్రయాలపై అధికారుల పర్యవేక్షణ లోపిస్తోంది. దీంతో వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. పశువైద్యులు, మునిసిపాలిటీల పర్యవేక్షణలో కొనసాగాల్సిన విక్రయాలపై పట్టింపు కరువైంది. దీంతో ఎవరికి వారే దుకాణాల ముందు గొర్రెల, మేకలను వధిస్తూ విక్రయాలు సాగిస్తున్నారు. జీవాలు ఆరోగ్యకరమైనవా? లేదా అనేది పరీక్షించకుండానే ఇష్టారాజ్యంగా వధిస్తూ మాంసం విక్రయాలు చేపడుతున్నారు.వధశాలలో జీవాలను వధించి పరిశుభ్రమైన ప్రాంతాల్లోని దుకాణాల్లో విక్రయించాల్సి ఉన్నప్పటికీ అలాంటిదేమీ పాటించడం లేదు.కొందరు విక్రయదారులు దుకాణాల్లో విక్రయించగా మరి కొంతమంది రోడ్లపై, మురుగు కాలువలపక్కన, దుమ్మూధూళి, అపరిశుభ్ర వాతావరణంలో విక్రయాలు చేపడుతున్నారు. అయినా మున్సిపల్, పశువైద్యాధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.నిబంధనలు గాలికి.. నిబంధనల ప్రకారం జీవాలను మాంసం విక్రయదారులు పశువధశాలలో వధించాలి. కానీ పరకాల మున్సిపాలిటీ పరిధిలో పశువధశాలలు లేవు.పశువధశాలలు లేకపోవడంతో చాలా వరకు మాంసం విక్రయదారులు ఇంటి వద్ద, దుకణాల వద్ద జీవాలను వధించి విక్రయాలు చేస్తున్నారు. ఇళ్ల సమీప ప్రాంతాల్లో దుర్వాసన రావడంతో ప్రజల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయి. విక్రయించే మాంసం నాణ్యమైనదేనని పశువైద్యులు ధ్రువీకరించాల్సి ఉన్నప్పటికి అలాంటిది ఎక్కడా జరగడం లేదు. రోగాలబారిన పడినవి, వయస్సు పైబడిన జీవాలను వధించి విక్రయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.కొన్ని సందర్భాల్లో మేకలు, గొర్రెల మందల్లో చనిపోయిన వాటిని కూడా తక్కువ ధరకు కొనుగోలు చేసి గుట్టుచప్పుడు కాకుండా తీసుకువచ్చి విక్రయిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒక మేక, గొర్రె మాంసం కిలో రూ.900వరకు అమ్ముతున్నారు.ఒ కమేక, గొర్రెకు వాటర్ ఇంజక్షన్ ఇవ్వడం వల్ల నాలుగు నుంచి ఐదు కిలోల మాంసం అదనంగా తూగుతుంది. వినియోగదారులు ఈ మోసాన్ని కనిపెట్టలేకపోతున్నారు.పరకాల పట్టణంలో మాంసం విక్రయ కేంద్రాలు 20 ఉండగా, ఆయా మండలాలతో కలిపి 150200వరకు ఉన్నాయి. పరకాల మునిసిపాలిటీ, గ్రామాల్లో కలిపి (ప్రతి ఆదివారం) సుమారు 300దాకా గొర్రెలు, మేకలను వధిస్తారు. వినియోగదారులకు కలుషిత మాంసం తినడం వ ల్లఅనారోగ్యానికి గురయ్యే అవకాశముందని, ఇప్పటికైనా పశు వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని ప్రజలు సూచిస్తున్నారు.భారీ ఎత్తున మాంసం విక్రయం.. పరకాల పట్టణంలో నిత్యం కిలోల కొద్ది మాంసం విక్రయాలు జరుగుతుంటాయి. ఆదివారం వందల సంఖ్యలో జీవాలను వధించి పెద్ద ఎత్తున మాంసం విక్రయాలు చేస్తుంటారు. మిగతా రోజుల్లో తక్కువ మొత్తంలో విక్రయాలు జరుగుతుంటాయి. ఇంత పెద్ద ఎత్తున మాసం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఏ ఒక్కసారి జీవాల ఆరోగ్యంపై, మాంసం విక్రయాలపై మున్సిపల్,పశుసంవర్ధకశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించిన దాఖలాలు లేవు. ప్రస్తుతం ఎండకాలం ఆరంభం కావడంతో జీవాలు వివిధ రకాల వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. అలాంటి వాటి మాంసం విక్రయాలతో ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడనుంది.

# సరస్వతి పుష్కర పనులు పరిశీలన..

నెలాఖరులోగా పూర్తి చేయాలి కలెక్టర్ రాహుల్ శర్మ..

**మహాదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి పుష్కర ఘాట్ వద్ద పుష్కరాల పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు, బుధవారం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్ టైల్స్, మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షిస్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ సదుపాయాలు ఘాట్ పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. స్థలం పరిశీలన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈనెల 20న బహిరంగ సభ ఏరుపాట్ల కొరకు కన్నెపల్లి వద్ద సభకు అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ రవీంద్ర నాథ్, దేవస్థానం ఈఓ మహేష్, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రమాదాల నివారణపై ఫోకస్

ప్రమాదాల నివారణ కమిటీల ఏర్పాటు

ప్రమాదాలకు దారితీస్తున్న అతివేగం, నిర్లక్ష్యం

హెల్మెట్ ధరించాలంటున్న పోలీసులు

మూల మలుపుల వద్ద జాగ్రత్తలు పాటించాలి

అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** రోడ్డు ప్రమాదాలు పెరుగుతుండడంతో నివారణపై పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. అరైవ్ అలైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పిస్తూ ప్రతిజ్ఞ కూడా చేయిస్తున్నారు. జరుగుతున్న ప్రమాదాలు అందరిని ఆందోళనకు గురి చేస్తున్నాయి. పది కాలాలపాటు బ్రతకాల్సిన వారు అనుకోని రోడ్డు ప్రమాదాలకు గురవుతూ మృత్యువాత పడుతున్నారు. కొందరు తీవ్ర గాయాల పాలై వికలాంగులుగా మారుతున్నారు. దీంతో పరిస్థితులను గమనిస్తున్న పోలీస్ శాఖ ప్రమాదాల నివారణ పై దృష్టి సారించింది. రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్డు భద్రతా కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటూ ప్రమాదాల సంఖ్యను తగ్గిస్తున్నారు. అయినప్పటికీ మానవ తప్పిదాల కారణంగా ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ శాఖ అధికారులు సూచనలు చేస్తున్నారు. వాటిని పాటించకపోతే ప్రమాదాల నుండి బయటపడటం కష్టమని చెప్తున్నప్పటికీ ప్రజలు పట్టించుకోకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సీసీ కెమెరాలను కూడా పట్టణాల్లో, గ్రామాల్లో ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అడ్డుకట్ట వేస్తున్నారు. ఈ సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు కూడా ముందుకు వచ్చి సహకరిస్తుండడంతో పట్టణాల్లో, గ్రామాల్లో కెమెరాలు ఏర్పాటు చేస్తూ నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. జిల్లాలలో సైతం ప్రమాదాల నివారణ పై పోలీస్ శాఖ అధికారులు ఫోకస్ పెట్టారు. రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తూ చైతన్య పరుస్తున్నారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. అతివేగం, నిర్లక్ష్యం పనికిరాదని చెబుతున్నారు, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, మూలమలుపుల వద్ద జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. మొబైల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలను నడపవద్దని, రాంగ్ రూట్లో ప్రయాణం చేయవద్దని, పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని పోలీస్ శాఖ అధికారులు సూచిస్తున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మృతులు ఎక్కువ శాతం మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారు. హెల్మెట్ ధరిస్తే ఎక్కువ శాతం మేరకు ప్రాణాపాయం నుండి బయటపడవచ్చు. కొందరు హెల్మెట్ పెట్టుకున్నప్పటికీ క్లిప్పులు సక్రమంగా పెట్టకపోవడంతో ప్రమాదం జరిగినప్పుడు గాయాల పాలవుతున్నారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రమాదాలు జరగగా పలువు రు మృత్యువాత పడ్డారు. ఎక్కువగా బైక్ పై ప్రయాణించిన వారే మృత్యువాత పడ్డట్లు పోలీసు గణాంకాలు తెలుపుతున్నాయి. నిత్యం పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తున్నారు. హెల్మెట్ ధరించకపోయినా, వాహనాల ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోయినా, మద్యం సేవించి వాహనాలు నడిపిన ఫైన్ విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు కూడా నమోదు చేస్తున్నారు. అయినప్పటికీ కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వాహనాలు నడుపుతూ ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఈ క్రమంలోనే రోడ్డు ప్రమాద నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తూ పోలీస్ శాఖ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.



# కుటుంబ రోడ్డుభద్రతపై విద్యార్థులతో ప్రతిజ్ఞ

**జనగామ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ప్రోగ్రాంలో భాగంగా జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఏసీపీ పండేరే చేతన్ నితిన్, సీఐ పి.సత్యనారాయణరెడ్డి, డీటీఓ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ చెన్నకేశవులు, పోలీసు సిబ్బంది రవాణశాఖ అధికారులు కలిసి డీసీపీ రాజమహేంద్రనాయక్ సంయుక్తంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



భాగంగా పలుపాఠశాలల విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటుచేసి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు వారి కుటుంబసభ్యులకు రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత గురించి వివరించారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యంసేవించి వాహనం నడపకూడదని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని వంటి ముఖ్య సూచనలు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాలలు ఉన్న వద్ద రోడ్డుపక్కన స్కూల్ ఉందని తెలిపే సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని స్కూల్ మేనేజ్మెంట్‌కు సూచించారు. కార్యక్రమంలో జనగామ పోలీసు, రవాణాశాఖ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీపై వ్యాసరచన పోటీలు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జనగామ డిపో ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో ఖిలాషాపూర్ హైస్కూల్ లో రోడ్డు సేఫ్టీ పై బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థుల నుండి ముగ్గురు విద్యార్థులను గుర్తించి వారికి డిపో మేనేజర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ రోడ్డుసేఫ్టీ అందరి బాధ్యతఅని మీయొక్క తల్లిదండ్రులు బైకులపై వెళ్తున్నప్పుడు హెల్మెట్ ధరించడం మరిచిపోతే మీరు గుర్తు చేయాలని అలాగే క్షేమంగావెళ్లి ప్రాణాలతో తిరిగి రావాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మీరు పాఠశాలకు వచ్చేటప్పుడు రోడ్డు దాటే క్రమంలో ఇరువైపులా చూసుకొని దాటాలని ముఖ్యంగా క్రమశిక్షణ ఎంతో అవసరమని విద్యార్థులకు చెప్పారు. కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ రవీందర్, ఉపాధ్యాయులు, ఆర్టీసీ అధికారులు యాదమణి రావు, కుర్ర సురేందర్ గౌడ్, చామంతి, విద్యార్థులు పాల్గొన్నారు.

**– రహదారి భద్రతపై విద్యార్థులకు అవగాహన..:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" ప్రచారంలో భాగంగా మూడవ రోజు బుధవారం రఘునాథపల్లి మండలకేంద్రంలో స్థానిక ఎస్ఐ డి.నరేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా



సెయింట్ అల్ఫోన్సస్ పాఠశాలలో "పిల్లల రహదారి భద్రత అవగాహన" కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు రహదారి భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం . ఎంత ముఖ్యమో. జీబ్రా క్రాసింగ్లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పనిసరిగా పాటించడం వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో. భాగంగా విద్యార్థులతో రహదారి భద్రతా నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది. పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు భరోసా కల్పించడమే లక్ష్యం

**జనగామ రూరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

రైతులు మద్దతు ధరకోసం తమ ధాన్యంను కొనుగోలు కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని, రైతులందరికి భరోసా కల్పించడమే మా లక్ష్యం అని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ బనుక శివరాజ్‌యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జనగామ మండలం పెద్దపహాడ్ ,గోపరాజు పల్లి వెంకిర్యాల , గానుగ పహాడ్ మరియు మరిగడి గ్రామాలలో ఐకెపి పీఏసీఎస్‌ల ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలకు ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ గారు విచ్చేసి ప్రారంభించి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజాప్రభుత్వంలో పేదలకు, రైతులకు మహిళలకు సంక్షేమపథకాలు అందుతున్నాయని, సబ్సిడీలో అనేక పనిముట్లు రైతులకు అందచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్లు తోటపల్లి రాజేశ్వరి, గద్ద చంద్రశేఖర్, శానబోయిన అనూష మహిపాల్, ఈర్ల అలేఖ్య నవీన్, కర్రె పరశురాం,



మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సి రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, వివిధ గ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, నాయకులు తుపాకుల రాములు, శ్రీధర్‌రెడ్డి, ఈర్ల లక్ష్మణ్, ప్రసాద్, చిరంజీవి, నాగరాజు, శ్రీకాంత్, శ్రీను, కమలాకర్, ప్రవీణ్, రమేష్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించడం ప్రతీఒక్కరి బాధ్యత



**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

రహదారి భద్రతా నియమాలను పాటించడం ప్రతీఒక్కరి భాద్యత అని కట్కూరు గ్రామసర్పంచ్ బల్ల రవీంద్రనాథ్ సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్‌లో భాగంగా బుధవారం మండలంలోని కట్కూరు హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింగారావు, జయశ్రీ, అశోక్ చందర్, కిరణ్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# భట్రాజుసంఘం జిల్లా అధ్యక్షునిగా భాస్కరుని పృథ్వీరాజు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



భట్రాజులు సరస్వతి పుత్రులు అక్షరాభ్యాసం భట్రాజులతో చేయించడం అనాదిగా ఉన్న రాజవంశీయుల నమ్మకం. డాక్టర్ సి.వి జయవీర్ రాజు రిటైర్డ్ ప్రొఫెసర్. తెలంగాణ భట్రాజు సంఘం జనగామ జిల్లా ఎన్నికలు మంగళవారం వాణి హై స్కూల్ బచ్చన్నపేటలో నిర్వహించారు. ఎన్నికల అధికారిగా డాక్టర్ సి.వి.జయవీర్ రాజు రిటైర్డ్ ప్రొఫెసర్ ఎన్నికల పరిశీలకులుగా కొనగంటి దయాకర్ రాజు వ్యవహరించారు. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా భాస్కరుని పృథ్వీరాజు, ప్రధాన కార్యదర్శిగా అంబటి కిషన్ రాజు, కోశాధికారిగా వ్యాసభట్టు గిరిధర్ రాజు, ఉపాధ్యక్షులుగా సింగభట్టు నర్సింహరాజు, మహేందర్ రాజు, వ్యాసభట్టు శ్రీనివాస్ రాజు ప్రచారకార్యదర్శిగా చెన్నమాధవుని సుదర్శన్ రాజు, సంయుక్త కార్యదర్శిగా పవన్ రాజు, కార్యదర్శులుగా అంబటి రాఘవేంద్రరాజు, వ్యాసభట్టు రమేష్ రాజు, ఎర్రం రాజు రామరాజు, కార్యవర్గం సభ్యులుగా కాసు రమేష్ రాజు, నీలకంఠం ప్రభాకర్ రాజు, అంబటి ప్రకాష్ రాజు, అంబటి రఘుభూషణ్ రాజు లను ఎన్నుకున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఇందిరమ్మ ఇళ్లు పరిశీలించిన కలెక్టర్



**దేవరుప్పుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రమైన దేవరుప్పుల మండల కేంద్రంలో బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పూర్తయిన ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలన్నారు. ఇండ్ల నిర్మాణం, నీరు, కిటికీల అమరిక, ప్లాస్టరింగ్, విద్యుత్ వంటి తదితర పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలన్నారు. తెలంగాణ శాశ్వత నివాసి అయి ఉండి, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి మాత్రమే వర్తిస్తుందని, ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా లబ్దిదారులతో నేరుగా మాట్లాడి ఇప్పటివరకు ఎన్ని విడతల్లో డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఎదురౌతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్, పలుశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులకు దళితరత్న, యువరత్న పురస్కారాలు

**జనగామ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



యువకులు రాష్ట్రస్థాయిలో తమవృత్తి, సేవభావాన్ని గుర్తించి ప్రతిష్టాత్మక పురస్కారాలను అందుకున్నారు. జిల్లాకు చెందిన యువ పాత్రికేయుడు మాచర్ల ఆశిష్, సామాజిక కార్యకర్త సల్లా మహేష్‌లకు 2026 సంవత్సరానికి గాను రాష్ట్రస్థాయి దళిత రత్న, యువరత్న పురస్కారాలు లభించాయి.హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ వేడుక ఘనంగా జరిగింది. రాష్ట్ర మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ రోజరాణి, రాష్ట్ర ఉత్సవాల కమిటీ కన్వీనర్ జెరిపోతుల పర్శరాములు చేతులమీదగా ఆశిష్, మహేష్‌లు ఈ అవార్డులను అందుకున్నారు. సామాజిక సేవారంగంలో పాత్రికేయరంగంలో వీరు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ గౌరవం దక్కినట్లు కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అవార్డులు సాధించిన ఆశిష్, మహేష్‌లను ప్రముఖులు, స్నేహితులు కుటుంబ సభ్యులు అభినందించారు.

# "సుద్దాల"కు దళితరత్న అవార్డు..:

**జనగామ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



దళిత రత్న అవార్డును జనగామకు చెందిన సుద్దాల కుమారస్వామి జయంతి ఉత్సవాల స్టేట్ వైస్ చైర్మన్ గంటా సుదర్శన్ చేతుల మీదుగా మంగళవారం రాత్రి స్వీకరించారు. జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కుమారస్వామి గత రెండున్నర దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ అనుబంధ ఎంఈఎఫ్ లో సామాన్య కార్యకర్త స్థాయి నుంచి క్రమశిక్షణతో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి హోదాలో పనిచేస్తూ అనేక మంది దళిత, గిరిజన, బహుజన యువకులు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణించే విధంగా చైతన్యపర్చారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గంటా సుదర్శన్, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్, బొల్లపల్లి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దళితరత్న అవార్డు పొందిన కుమారస్వామిని వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులు, దళిత గిరిజన బహుజన ప్రజాసంఘాల నాయకులు, సహచర ఉద్యోగులు అభినందించారు.




# పోలారంలో భూ సర్వే గ్రామ సభ

## భూ రికార్డుల ప్రక్షాళనే లక్ష్యం..!

**మహాముత్తారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని పోలారం గ్రామంలో బుధవారం భూ సర్వేపై ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. సర్పంచ్ అంబాల రాజబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామంలోని భూముల హద్దుల గుర్తింపు, టైటిల్ రికార్డుల సవరణ మరియు భూ సర్వే ప్రక్రియపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ దండు




శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు పారదర్శకంగా భూ సర్వే నిర్వహిస్తున్నామని, రైతులు తమ భూములకు సంబంధించిన సరైన పత్రాలతో సహకరించాలని కోరారు. భూ వివాదాలను పరిష్కరించి, ప్రతి రైతుకు స్పష్టమైన హక్కులు కల్పించడమే ఈ సర్వే ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.అధికారుల పర్యవేక్షసర్వే నంబర్ల వారీగా క్షేత్రస్థాయిలో జరిగే మార్పులు, చేర్పులపై రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గ్రామస్తులకు వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ, భూ రికార్డుల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సర్పంచ్ అంబాల రాజబాబు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధిలో భూ రికార్డుల నిర్వహణ కీలకమని, ఈ సర్వే వల్ల భవిష్యత్తులో భూ తగాదాలు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి మరియు పోలారం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహాముత్తారం కేజీబీవీ లో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం

**మహాముత్తారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



అరేయ్ కార్యక్రమంలో భాగంగా భాగంగా అడవిముత్తారం ఎస్సై పి. మహేందర్ కుమార్ ఆధ్వర్యంలో మహాముత్తారం కేజీబీవీ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ ప్రాముఖ్యత వివరఈ కార్యక్రమంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్ వినియోగం యొక్క ప్రాముఖ్యత గురించి వివరంగా తెలియజేశారు. రోడ్డు ప్రమాదాల నుంచి తప్పించుకోవడానికి అవసరమైన జాగ్రత్తలు, సురక్షి త ప్రయాణ చేయడం గురించి చర్చించారు.మానవ హారం, ప్రమాణం చేయించడం ద్వారా సందేశ వ్యాప్తివిద్యార్థులతో కలిసి మానవ హారం ఏర్పాటు చేసి, రోడ్డు భద్రతపై శక్తివంతమైన సందేశం ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థినులతో రోడ్డు భద్రత ప్రమాణం చేయించారు. ఎస్సై 2 జె. మహేష్, కేజీబీవీ ప్రిన్సిపల్, సిబ్బంది మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## కన్నెపల్లి వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ప్రారంభం

## జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్

**మహాదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం (కన్నెపల్లి ) వద్ద అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ ను పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, ప్రారంభించారు,జిల్లాలో రైతులకు మద్దతు ధర సమర్థంగా అందించేందుకు ఇతర రాష్ట్రాలు మహారాష్ట్ర, చతిస్గడ్, నుండి ధాన్యం అక్రమ రవాణాను పూర్తిగా అడ్డుకునే దిశగా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ పౌర సరఫరాల శాఖలు సమన్వయంతో 24 గంటలు నిరంతర పహారా నిర్వహిస్తాయని వెల్లడించారు.జిల్లా రైతుల ప్రయోజనాలను కాపాడడం,వారికి న్యాయమైన మద్దతు ధర లభించేలా చేయడం ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని ఆయన పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం తరలించకుండా పటిష్ట నియంత్రణ చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.అంతరాష్ట్ర చెక్‌పోస్టు ద్వారా వాహనాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహిస్తామని, నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ రాములు, ఎస్.ఐ తమాషా రెడ్డి, మండల వ్యవసాయ అధికారి శ్రీమతి శ్రీజ, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్లు సురేందర్ రెడ్డి, రాజు, గ్రామ




# నియోజకవర్గ ప్రజలను అవమానిస్తున్న పుట్ట మధు వైఖరి మార్చుకోవాలి

**కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



చైతన్యవంతులైన మంథని నియోజకవర్గ ప్రజలు రాజ్యాంగబద్ధంగా జరిగే ఎన్నికల్లో మంత్రి శ్రీధర్ బాబుని భారీ మెజారిటీతో గెలిపించారనీ, అయినా మతి భ్రమించిన పుట్ట మధు, శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జయశంకర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్య, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ లు బుధవారం తీవ్రంగా ఖండించారు.మాల విరమణ పేరుతో ప్రజలను హేళన చేయడం సరికాదన్నారు.కాటారం మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. మహనీయుల మాల విరమణ పేరుతో ఈ ప్రాంత ప్రజలను హేళన చేస్తూ మాట్లాడడం సరికాదని హితోపదేశం చేశారు. మా ప్రాంత ప్రజలు విద్యావంతులు, మేధావులు, పోరాటయోధులు, చైతన్యవంతులుగా మారి జరిగే ప్రతి ఎన్నికల్లో స్పష్టమైన తీర్పు నిస్తున్న వైనాన్ని పుట్ట మధు గుర్తుంచుకోవాలని అన్నారు.ప్రజలను కించపరిచే మాటలు అలవాటునియోజకవర్గ ప్రజలను కించపరిచేలా మాట్లాడడం పుట్ట మధుకు అలవాటైందని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబుపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, వైఖరి మార్చుకోకపోతే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ ప్రాంతంలో విద్యాసంస్థలు నెలకొల్పి, రాజ్యాంగం అమలు జరిగేలా రాజ్యాంగం తెలుసుకొనేలా చేస్తున్న శ్రీధర్ బాబును విమర్శించడం పుట్ట మధు అవివేకానికి నిదర్శనమని తీవ్రంగా ఆక్షేపించారు. నూతన గృహాలు, కొత్త పెన్షన్లు అనేవి నిరంతర ప్రక్రియ అని తెలుసుకోవాలని సూచించారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడవెన దేవేందర్, కడారి విక్రమ్, కోడి రవి, భూపెల్లి రాజు, దోమల సమ్మయ్య, సత్యం, వినయ్, మధు పాల్గొన్నారు.

# ఎన్‌యూజే(ఐ) జాతీయ మహాసభల పోస్టర్ ధన్వాడలో ఆవిష్కరణ

**కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

జర్నలిస్టులు జర్నలిస్టు యూనియన్‌ల జాతీయస్థాయి సమావేశాలు నిర్వహించడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడలో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) – ఎన్‌యూజే(ఐ) జాతీయ మహాసభల వాల్ పోస్టర్‌ను మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం ఎన్‌యూజే(ఐ) – అనుబంధ యూనియన్ అయిన తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయూ) ఆధ్వర్యంలో నిర్వహించగా, మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల జర్నలిస్టు ప్రతినిధులు హాజరయ్యేలా హైదరాబాద్‌లో రెండురోజుల పాటు జరిగే జాతీయస్థాయి సెమినార్ నిర్వహణ అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ ప్రతిష్టాత్మక మహాసభలకు ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణమని కూడా ఆయన తెలిపారు.జర్నలిస్టుల వ్యాపార సమస్యలు, ఆదాయ భద్రత, సమీకరణ సమస్యలపై చర్చించేందుకు ఈ మహాసభలు ఒక సమగ్ర వేదికగా ఉపయోగపడతాయని ఆకాంక్షి స్తూ, తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయూ) రాష్ట్ర, జిల్లా కమిటీలకు మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక అభినందనలు తెలిపారు. టిఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు అరిగేల జనార్ధన్, గట్టు రవీందర్, ధన్వాడ సర్పంచ్ చీటూరి మహేష్ గౌడ్ తో పాటు తదితర మండల నాయకులు,



జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో సత్ఫలితం

## సుందరాజ్ పేట హనుమాన్ గుడి వద్ద కొత్త పైప్‌లైన్ ఏర్పాటు

## ప్రజల కష్టాలను తీర్చిన సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి

**కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యలను వెనువెంటనే పరిష్కరించడంలో కొత్తపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆదర్శంగా నిలుస్తోంది. గత కొంతకాలంగా 4వ



మరియు 5వ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన మంచినీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని, సర్పంచ్ మరియు వార్డు సభ్యులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.గ్రామంలోని సుందరజ్ పేట హనుమాన్ గుడి వద్ద ఉన్న ట్యాంకుకు నీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం పాలకవర్గం దృష్టికి వచ్చింది. దీనిపై స్పందించిన సర్పంచ్ కన్నీరు అరుణ స్వామి, ఉపసర్పంచ్ చిలుముల అశోక్ స్వయంగా పనులను పర్యవేక్షి ంచి, కేవలం 24 గంటల వ్యవధిలోనే కొత్త పైప్‌లైన్ పనులను పూర్తి చేయించారు.కొత్తగా వేసిన ఈ లైన్ ద్వారా 4, 5 వార్డుల ప్రజలకు ఇకపై నిరంతరాయంగా మంచినీరు అందనుంది. సమస్యను త్వరితగతిన పరిష్కరించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లతో పాటు సంబంధిత వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి




**దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని స్థానిక ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి అన్నారు. మండల కేంద్రంలో బుదవారం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బుదవారం మండల కేంద్రం దుగ్గొండి హైస్కూల్ ఆదర్శవాణి పాఠశాల విద్యార్థులు మానవహారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. వాహనంపై వెల్లేటప్పుడు చరవాణి మాట్లాడవద్దన్నారు. బండి పక్కకు ఆపి మాట్లాడాలన్నారు. సీటు బెల్టు ధరించి వాహనం నడపాలన్నారు. వాహనదారులు అతివేగంగా వెళ్లిప్రమాదాలకు గురికావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్‌కె అహ్మద్, మహేష్, జుమ్మిలాల్, శ్రీనివాస్, సుశీల, పీడీ ఐలయ్య, పోలీసులు రాజు, ప్రభాకర్, రవీందర్, రవి, కరుణ, శ్రీదేవి, చందన, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి



**దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పుట్టిన శిశువులకు టీకాలు వేయించాలని డిప్యూటిడీఎంఅండ్‌హెచ్‌వో డా.ప్రకాష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం సబ్‌సెంటర్‌లో చిన్నపిల్లల టీకాల వ్యాక్సిన్‌ను బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చిన్న పిల్లలకు శ్వాసకోస వ్యాదులు ఉన్నాయా లేదా అని పరీక్షించారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు టీకాలు వేయిస్తే రోగాల భారి నుండి రక్షించుకోవచ్చున్నారు. టీకాలు పిల్లలకు వేయిస్తే 8 ప్రాణాంతక వ్యాదుల నుండి కాపాడుకోవచ్చున్నారు. పిల్లల తల్లులు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటికి రావద్దన్నారు. వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. నీళ్ల విరేచనాలు రాకుండా పసిపాపలను జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. రోటా వ్యాక్సిన్ పిల్లలకు వేయిస్తే నీళ్ల విరేచనాలు రావన్నారు. చిన్నపిల్లలకు టీకాలు తప్పకుండా వేయించే విధంగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, ఏఎన్ఎం రజిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎన్ఆర్ఐ రాజ్‌కుమార్



**దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండలంలోని మహ్మదాపురం గ్రామానికి చెందిన లొల్లాటి అమృత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. బుదవారం మృతురాలి కుటుంబాన్ని కుమారుడు లొల్లాటి రమేష్‌ను నర్సంపేట బిఆర్ఎస్ యూత్ కన్వీనర్ ఎన్ఆర్ఐ శానబోయిన రాజ్‌కుమార్ పరామర్శించారు. ఎలా మృతిచెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యం కల్పించారు. ఈ పరామర్శలో మాజీ ఎంపిటిసి చింత లావణ్య-యుగేందర్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆడెపు రాజు, నాయకులు పాలడుగుల శివ, మారెల్లి రాజు, చొప్పరి అశోక్, గంట మైపాల్‌రెడ్డి, బొడిగె లక్ష్మణ్, పాలడుగుల రాజు, గుగ్గిల్ల రాజేష్, ఇనుముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలపై విద్యార్థుల అవగాహన ర్యాలీ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బుదవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. బాలలు, రహదారి భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల ఇంచార్జి హెచ్ఎం వెంకటరమణారావు ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ కొనసాగించారు. ఫ్లెక్సీలు బ్యానర్లు చేబూని నినాదాలు ఇచ్చారు. అలాగే గ్రామ ప్రధాన కూడలిలో మానవ హారం చేసి ప్రతిజ్ఞ చేశారు. అతివేగం ఎంత ప్రమాదకరమో వారు వివరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలంటూ వారు పేర్కొన్నారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుద ర్శ న్, అమ్మ ఆదర్శ కమిటి చైర్మన్ రజిత, ఉపాధ్యాయులు, హరి, బిక్షపతి, శ్రీనివాస్, షాహేదా, మధు, నర్సింహరాములు, అనిత పాల్గొన్నారు.

## సూరిపల్లిలో పంట క్షేత్ర ప్రదర్శన




**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండలంలోని సూరిపల్లి గ్రామంలో పూజారి కట్టయ్య వ్యవసాయ భూమిలో అజిత్ గోల్డ్ అనే రకంపై పంట క్షేత్ర ప్రదర్శన కార్యక్రమాన్ని కంపని ఏఆర్ఎం టి.ఎస్. సురేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజిత్ గోల్డ్ అనే మొక్కజొన్న రకం అన్ని రకాల వాతావరణ పరిస్థితులను తట్టుకొటుందని సన్నని బెండు కలిగి నారింజ రంగు గింజలను కలిగి తెగుళ్లని తట్టుకొంటుందని, అధిక దిగుబడులు ఇస్తుందని కాండం దృడంగా, బలమైన వేరు వ్యవస్థ కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల గ్రామాల నుండి సుమారు 150-200 మంది రైతులు పాల్గొన్నారు. కంపని డిస్ట్రిబ్యూటర్ సీతారామఫర్టిలైజర్ గురునాథం, కంపని డీఎం.జీ, భాస్కర్, జీ.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



నాడు తల్లిని నేడు తండ్రిని కోల్పోయిన రమ్య, సిందులను శ్రీలక్ష్మి గ్రామైక్య సంఘం సభ్యులు బుదవారం పరామర్శించారు. చిన్నప్పుడే తల్లిని ఇప్పుడు తండ్రిని కోల్పోయిన రమ్య సింధూలను పరామర్శించి మా వంతు సహాయంగా మీ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం రూ.3,500 రూపాయలను ఇచ్చి మీకు ఎల్లవేళలా మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మి గ్రామ సంఘం అధ్యక్షురాలు సంగెం భాగ్యలక్ష్మి, కార్యదర్శి దొమ్మటి సృజన కోశాధికారి పోలాటి రజిత సహాయ కార్యదర్శి ఎస్కె నూర్జహాన్ గ్రామ సంఘం సభ్యులు చింతకింద అరుణ, రాళ్ల బండి విమల, ఈర్ల ఉపేంద్ర మరియు వివోఏ ఆరెల్లి శ్యాంసుందర్ గార్లు పాల్గొనడం జరిగింది.

## మచ్చుపహాడ్ నుంచి ఉప్పల్ వరకు బస్‌సర్వీస్ ప్రారంభం



**నర్మెట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

మచ్చుపహాడ్ గ్రామ ప్రజల సౌకర్యార్థం ఎన్నో ఏళ్లుగా మచ్చుపహాడ్ నుండి నర్మేట వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మచ్చుపహాడ్ గ్రామ సర్పంచ్ లింగాలహైమ రమేష్ గ్రామ ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ మేనేజం తో మాట్లాడి నర్మెట్ట వరకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. స్పందించిన ఆర్‌టీసీ మేనేజర్ ఈసందర్భంగా బుధవారం మచ్చుపహాడ్ వయా ఆగపేట టు నర్మెట అక్కడి నుండి తిరిగి ఆగపేట మచ్చుపహాడ్ నుండి ఉప్పల్ ఎక్స్‌రోడ్ వరకు బస్సు సర్వీసును ప్రారంభించారు. ప్రజలందరూ కలిసి ఇట్టి సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ బస్సు సర్వీస్ ప్రారంభ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇనుగాల రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ రామిని శివరాజు, వార్డు సభ్యులు బైరగోని మాధవి, గుండేటి రామచందర్, గొల్లపల్లి చిన్న కుమారస్వామి, బైరగని జయమ్మ, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తంచేశారు.

## బీఆర్ఎస్ నాయకులు కత్తుల సుధాకర్‌పై వేటు

**దేవరుప్పుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



కడవెండి గ్రామ బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారుడు, సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్, మండల కమిటీ సభ్యులు కత్తుల సుధాకర్ పై ఆ పార్టీ గ్రామ శాఖ వేటు వేసింది. సుధాకర్‌ను బీఆర్ఎస్ పార్టీ నుంచి బుధవారం గ్రామశాఖ అధ్యక్షులు తాటి పెల్లి మహేష్ సస్పెండ్ చేస్తూ లేఖను విడుదల చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల సమయంలో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందున, ఇటీవల కాలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్టు గ్రామ శాఖ అధ్యక్షులు తాటి పెల్లి మహేష్ లేఖలో పేర్కొన్నారు. పార్టీతో కలిసి పని చేయాలని చాలాసార్లు కోరినప్పటికీ సుధాకర్ తీరు మార్చుకోలేదని అందువల్ల సస్పెండ్ నిర్ణయం తప్ప లేదన్నారు. సుధాకర్ పార్టీ పట్ల ప్రవర్తించిన తీరును గ్రామశాఖ పలుసార్లు మండలశాఖ దృష్టికి కూడా తీసుకెళ్లినట్టు ఆయన వెల్లడించారు. అంతేకాకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకెళ్లినట్టు కూడా ఆయన తెలిపారు. అధిష్టానం నిర్ణయం మేరకే గ్రామ శాఖ సుధాకర్ పట్ల సస్పెండ్ నిర్ణయం తీసుకుందన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**తరిగొప్పుల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో ఐకెపితోపాటు బొత్తల పర్రె గ్రామంలో పాక్స్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాల సర్పంచ్‌లు అర్జుల జ్యోతిరెడ్డి, భూక్య రవి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి, సరైన గిట్టుబాటు ధర పొందాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోసిన్, పలువురు అధికారులు, వివిధ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు

**దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

గుడుంబాను తయారు చేసినా విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. ముద్దునూరు శివారులో దుగ్గొండి పోలీసులు బుదవారం తనిఖీ చేశారు. ఇస్లావత్ శంకర్ దగ్గర 20 లీటర్ల గుడుంబా 360 లీటర్ల బెల్లం పానకం దొరికిందన్నారు.



గుడుంబాను తయారు చేసినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వ్యక్తిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో పోలిసులు రాజు, పూర్ణచందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్రైవ్ అలైవ్ తో రోడ్డు భద్రతపై చైతన్యం

## ఎస్పి రామ్నాథ్ సుధీర్ కేకన్.
## విద్యార్థుల్లో రోడ్డు భద్రత జాగృతి కార్యక్రమం నిర్వహణ
## అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృత అవగాహన







**ములుగుజిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త.** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ములుగు జిల్లాలో ఉత్సాహంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో చైతన్యం కల్పించే కార్యక్రమాలు నిర్వహించారు. ములుగు మండలంలోని బండారుపల్లి సోషల్ వెల్ఫేర్ స్కూల్, పస్రాలోని ఎస్ఎస్ గార్డెన్స్ మెరిట్ స్కూల్, సెయింట్ మేరీస్ హై స్కూల్ ల్లో ఈ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన పొందారు. విద్యార్థులే మార్గదర్శకులు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, పొరుగువారు, స్థానిక ప్రజలకు రోడ్డు భద్రత నియమాలను తెలియ జేయాలని ఎస్పీ సూచించారు. సమాజంలో మార్పు తీసుకురావడంలో విద్యార్థుల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయం తో ప్రచారం. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రాముఖ్యంగా తీసుకుంది. పోలీస్, రవాణా, ఇతర శాఖలు సంయుక్తంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. పాటించాల్సిన ముఖ్య నియమాలుఎస్పీ రోడ్డు భద్రతపై విద్యార్థులకు, ప్రజలకు సూచించిన ముఖ్య జాగ్రత్తలు కొన్ని, మద్యం సేవించి వాహనం నడపకూడదు, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకూడదు, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరాలి. ఎందుకంటే మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురుచూస్తున్నారని ఎస్పీ భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లిలో సీఐ సురేష్, ఎస్ఐ బుట్ట చంద్రశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షితంగా ఇంటికి చేరుదాం

### అ రైవ్ ఆ లైవ్ ప్రచారంలో భాగంగా అవగాహన కార్యక్రమాలు





**గోవిందరావుపేట ప్రభాతవార్త** యాడ్ న్యూస్ రోడ్డు భద్రతపై విద్యార్థుల్లో చైతన్యం – ములుగు ఎస్పీ పిలుపు విద్యార్థులే రోడ్డు భద్రత దూతలు సుధీర్ రామ్నాథ్ కేకన్ రాంనాథ్ ఐ పి ఎస్తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అ రైవ్ ఆ లైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, ములుగు జిల్లా ఎస్ పి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ బుధవారం ములుగు మండలంలోని పస్రా లోని ఎస్ఎస్ గార్డెన్స్ లో మెరిట్ స్కూల్ మరియు సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మొత్తం సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ ఇంట్లోని పెద్దలకు, పక్కింటి వారికి మరియు తమ స్థానిక ప్రాంతాల్లో ని వ్యక్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని, పోలీస్ శాఖ మరియు రవాణా శాఖ మరియు ఇతర శాఖలు సంయుక్తంగా ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపకూడదని, సీట్ బెల్ట్ ధరించాలని, వాహనం నడుపుతున్నప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, మైనర్లకు వాహనాలు నడిపే విధంగా తల్లిదండ్రులు సహకరించకూడదని, వాహనాలు నడిపేందుకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు రోడ్డు భద్రత సమస్యలను వివరించి వారు పాటించే విధంగా చేయాలని సూచించారు. దీనిలో 10 గ్రోత్ సాధించిన 100 ఫలితాలు వచ్చినట్లేనని పేర్కొన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాలలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలని, యుద్ధాల కంటే అత్యధికంగా మరణాలు రోడ్డు ప్రమాదాల ద్వారా నమోదు అవుతున్నాయని, వీటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అందుకే ప్రాథమిక స్థాయి నుండి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో స్థానిక సి ఐ దయాకర్ ఎస్ ఐ ఎస్.కె తాజుద్దీన్, పాఠశాల సిబ్బంది పాల్గొనగా పి ఎస్ ఎస్ ఐ ఆంజనేయులు పోలీస్ సిబ్బంది, పాఠశాల యాజమాన్యం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండల వల్ల అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మార్వో సృజన్ కుమార్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఆదేశాల మేరకు గోవిందరావుపేట మండలం ఎమ్మార్వో సృజన్ కుమార్ మండల ప్రజల్ని అప్రమత్తం చేసినారు. ఎండలు గత కొన్ని రోజుల నుండి 35 నుంచి 45 డిగ్రీస్ వరకు ఎండలు విపరీతంగా పెరగడం వలన ప్రజలు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు ఎవరు వెళ్లొద్దని ఎండల వల్ల గోవిందపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు ఆదేశాలు జారీ చేసినారు. విపరీతంగా ఎండలు ఉన్నందువలన ప్రజలు పొద్దుగాలనే వారి కార్యక్రమాలను ముగించుకొని ఇండ్ల వద్దనే ఉండాలని మండల ప్రజలకు సూచించినారు. ఎండలు తీవ్రంగా ఉన్నందువలన మండలంలోని ప్రజలు బయట ఎక్కువ తిరగడం వలన ప్రజలు వడ దెబ్బలు తగులుతాయని అన్నారు. ఎవరికైనా మండలంలో ఎండ తీవ్రత ఎక్కువ ఉన్న సమయంలో వడదెబ్బలు తగులుతే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలని ఎమ్మార్వో సృజన్ కుమార్ అన్నారు.

# ములుగు వార్త

## వడగాలుల ముప్పు...అప్రమత్తంగా ఉండాలి

### .జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,
### ఉదయం 11 నుంచి సాయంత్రం 4 వరకు
### బయటకు రావద్దని సూచన

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. ముఖ్యంగా ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత అధికంగా ఉండేదున అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని తెలిపారు. వడదెబ్బ కారణంగా గుండె వేగం పెరగడం, తలనొప్పి, తల తిరగడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, టోపీ, రుమాలు వాడాలని, త్రాగునీరు, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు తీసుకోవాలని సూచించారు. పలచటి మజ్జిగ, గ్లూకోజ్ నీరు లేదా ఇంట్లో తయారు చేసిన ఓ ఆర్ఎస్ ద్రావణం తీసుకుంటే వడదెబ్బ నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. లక్షణాలు తీవ్రమైతే వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని స్పష్టం చేశారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. గ్రామాల్లో మైక్ ప్రకటనలు, అవగాహన బోర్డులు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పశువులు, మొక్కలకు తగిన నీటి సరఫరా చేయడంతో పాటు, గ్రామపంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# మండల సభలకు సర్వం సిద్ధం

### 16న మండల కేంద్రాలు, మున్సిపాల్టీల్లో సభలు.
### సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన.
### అన్ని వసతులు కల్పించాలని
### కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త :** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16న నిర్వహించనున్న మండల సభలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా అధి కారులతో మాట్లాడిన కలెక్టర్, సభా వేదికలను ముందుగానే పరిశీలించి నీడ, తాగునీరు వంటి కనీస వసతులు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎంపీడీఓలు, తహసీల్దార్లు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి, మహాలక్ష్మి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, లబ్ధిదారుల వివరాలు సభల్లో వెల్లడించాలని సూచించారు. గ్రామ సభలలో వచ్చిన అర్జీలను ముందుగానే పరిష్కరించాలని ఆదేశించారు. సభల్లో రాష్ట్ర గేయం, ముఖ్యమంత్రి సందేశం వినిపించడం, "అరైవ్అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంపై అవగాహన కల్పించడం తప్పనిసరిగా నిర్వహించాలని చెప్పారు. ప్రజాప్రతినిధుల పాల్గొనికతో సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలను రక్షించుకోండి

**రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 15** ప్రజా పరిపాలన ప్రగతి ప్రణాళిక భాగంగా ఈరోజు రాయపర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో, అన్ని స్కూల్స్ నుండి ర్యాలీగా వస్తూ బస్టాండ్ ప్రాంగణంలో మానవహారం చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఎస్సై ముత్యం రాజేందర్, ఎంఈఓ వెన్నం శ్రీనివాస్, జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపాల్ గారే కృష్ణమూర్తి, గురుకుల ప్రిన్సిపల్, స్టాఫ్ అందరూ పాల్గొని వాహన చోదకులకి హెల్మెట్ ఎంత ఆవశ్యకత పిల్లలతో ప్రోగ్రాం చేసి రోడ్డు మీద వస్తున్న బైకర్లను ఆపి మీకు హెల్మెట్ ఉందా లేదా హెల్మెట్ పెట్టుకోండి మీ ప్రాణాలు రక్షించుకోండి బస్సు కార్ డ్రైవర్లకి సీట్ బెల్ట్ ముఖ్యమని హై స్కూల్ పిల్లలు వారిని మోటివేషన్ చేసినారు. ఇట్టి కార్యక్రమం అందరికి అవగాహన కల్పించడం జరిగింది.

# మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## ఏప్రిల్ 27వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు 9 రోజుల పాటు ఉత్సవాల జాతర నిర్వహణ. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.






**మంగపేట ఏప్రిల్15, ప్రభాత వార్త.** ఈ నెల 27వ తేది నుండి తొమ్మిది రోజుల పాటు జరిగే మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ పరిసరాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్రస్థాయిలో పరిశీలించి, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఉత్సవాల జాతర పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. అన్ని శాఖల అధికారులు, సమన్వయంతో పనిచేసి భక్తులకు స్వామి వారి దర్శనం సులభతరం చేయాలి అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం క్యూ లైన్లలో నిరంతరం మంచినీటి సౌకర్యం కల్పించాలని, ఆలయ పరిసరాల్లో, స్నానపు ఘాట్ల వద్ద పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఎప్పటికప్పుడు చెత్తను తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉత్సవాలు ముగిసే వరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, అవసరమైన మందులు, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీస్ శాఖ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు అందించే ప్రసాదం నాణ్యతగా ఉండాలని, అన్నదాన కార్యక్రమాల వద్ద తోపులాట జరగకుండా క్రమశిక్షణతో కూడిన ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు. ఉత్సవాల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని, ఆలయ వీధుల్లో విద్యుత్ దీపాల అలంకరణ మెరుగ్గా ఉండాలని అధికారులను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా ఫైర్ ఇంజన్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో వీరస్వామి, డిపిఓ వెంకయ్య, ఆర్డబ్ల్యూఎస్ మాణిక్యరావు, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఎం హెచ్ ఓ గోపాలరావు, డి.ఎస్.పి కిషోర్, అగ్నిమాపక సిబ్బంది, ఆలయ పూజారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఏటూరునాగారం వార్త

## నేడు మండల అధికారులతో 99రోజుల యాక్షన్ ప్లాన్ పై సమీక్ష.

**మంగపేట ఏప్రిల్15, ప్రభాతవార్త.**



జిల్లా కలెక్టర్, ములుగు జిల్లా ఆదేశాల మేరకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 99రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా పలు అంశాలపై మండల స్థాయి సమావేశం నేడు 10:30 గంటలకు మండల ప్రత్యేక అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మంగపేట అధ్యక్షతన రైతు వేదిక, మండల కేంద్రంలోని సమావేశం నిర్వహించడం జరుగుతుందని మంగపేట మండల గ్రామ ప్రజలు, సమస్త మండల స్థాయి అధికారులు, మంగపేట ఐకేపీ, సీడీపీఓ, లీడ్ బ్యాంకు మేనేజర్, మండల వ్యవసాయ అధికారి, మండల విద్య అధికారి, మండల హౌసింగ్ అధికారి, ఎ పి ఓ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ , మండల వెటర్నరీ అధికారి, మిషన్ భగీరథ ఎ ఇ, పోలీస్ అధికారి, పీహెచ్ సీ డాక్టర్స్, రెడ్కో,ఎ ఇ ఇరిగేషన్, తహసీల్దార్ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ లు సమయానికి హాజరు కావాలని ఎం పి డి ఓ భద్రు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. కావున సమస్త మంగపేట మండల గ్రామ ప్రజలు హాజరు కావాలని కోరారు.

## హింధూ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఏప్రిల్ 15:**



మండల కేంద్రంలో ఈనెల 18వ తేదీన హింధూ ధర్మ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హింధూ సమ్మేళన ఐక్యచరణ సమితి అధ్యక్షుడు అలువాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని పలువురు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులకు ఆహ్వాన పత్రికలను కార్య నిర్వాహణ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 18న సాయంత్రం 4 గంటలకు శివాజీ జంక్షన్ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై రామాలయం ప్రాంగణంలో ఈ సమ్మేళన సభను నిర్వహించడం జరుగుతుంది. మండలంలోని అన్ని వర్గాల హిందు బాంధవులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇందర్‌సింగ్, సమ్మయ్య, సాంబయ్య, దుర్గం దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

..సాదా బైనమా దరఖాస్తులపై విచారణ



**దామెర ఏప్రిల్ 15,ప్రభాత వార్త** బుధవారం దామెర తహసిల్దార్ కార్యాలయాన్ని పరకాల ఆర్డీవో డాక్టర్ కె నారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాదా బైనమా రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సాదా బైనామా దరఖాస్తులకు తిరిగి నోటీసులు జారీ చేసి విచారణ అనంతరం వాటిని పరిష్కరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని ఎలాంటి అవకాతవకలు జరగకుండా త్వరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన అందరికీ పట్టాలు ఇవ్వాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఎం ఆర్ ఐ సంపత్, ఆర్ ఐ భాస్కర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::** రోడ్డు భద్రత వారోత్సవాల్లో



సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ రామ్నాథ్ కేకన్ ఐ పీ ఎస్ యొక్క ఆదేశాల మేరకు బుధవారం వెంకటాపూర్ మండలంలోని పలు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు. . ఈ కార్యక్రమంలో భాగంగా హెల్మెట్ యొక్క ప్రాముఖ్యత, సీట్ బెల్ట్ యొక్క ప్రాముఖ్యత, త్రిబుల్ రైడింగ్, డిఫెన్స్ డ్రైవింగ్, జీబ్రా క్రాసింగ్, మరియు సిగ్నల్ లైట్ల ప్రాముఖ్యత, గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఎస్సై పేర్కొన్నారు. జవహర్ నగర్ లోని కస్తూర్బా మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్, మరియు లక్ష్మీదేవి పేట ప్రభుత్వ పాఠశాల, వెంకటాపూర్ ప్రభుత్వ పాఠశాల,లో ఇట్టి కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ఎస్సై రాజు తెలిపారు.

## గౌలిగూడ బస్టాండ్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**ఏప్రిల్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** బుధవారం హైదరాబాద్లోని గౌలిగూడ బస్టాండ్ ఆవరణలో ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కేంద్ర కార్యాలయం లో 136 వ భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జన్మదిన జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కంటం కృష్ణ , రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లూరి బాబు రాష్ట్ర కోశాధికారి లాలయ్య , రాష్ట్ర అధికార ప్రతినిధి పి. ప్రభాకర్, రాష్ట్ర మాజీ జనరల్ సెక్రెటరీలు ఎం థామస్ రావు, బి పద్మారావు, పి సుభాష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఎస్ లలిత,కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, గ్రేటర్ హైదరాబాద్ జోనల్ అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ , నిరంజన్ , నరసింహ, ఏ వెంకట్, జి రవి కిరణ్, వి శ్రీనివాస్ , వి వి భాస్కర్, తాళ్ల కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కొరకు పోరాడాల్సిన అవసరం ఉంది అని తెలియజేశారు. సంఘంలోని సభ్యులు అందరూ చైతన్యవంతంగా హక్కుల సాధనకు పాటుపడాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి మాట్లాడుతూ అసోసియేషన్ లో ఉన్న యువత సంఘం కు తోడ్పాటు అందించాలని, రాబోయే తరాలకు నూతన నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

## ఆదివాసీ వైద్య విద్యార్థినికి బిఆర్ఎస్ పార్టీ ఆర్థికసాయం..

**ప్రభాతవార్త వాజేడు**



వాజేడు మండలం కేంద్రానికి చెందిన తల్లడి శేషయ్య, యశోద దపంతుల ప్రథమ కుమార్తె తల్లడి నవ్య జ్ఞాపిక కరీంనగర్ జిల్లా చెల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదివేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో చదువు మానేసేందు కు సిద్ధం కాగా సమాచారం తెలుసుకున్న వాజేడు మండల వాజేడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెనుమల్లు రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బోదబోయిన బుచ్చయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నరసింహమూర్తి ములుగు జిల్లా అధ్యక్షుడు కకులమర్రి లక్ష్మణ్ బాబులు విద్యార్థినికి లక్ష యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం తెలంగాణ రాష్ట్ర మాజీ జల అభివృద్ధి సంస్థ చైర్మన్ వీరమల్ల ప్రకాష్ చేతుల మీదుగా అందించారు. గిరిజన కుటుంబానికి చెందిన విద్యార్థిని చదువుకు ఆర్థిక సహాయం అందించడంతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వాజేడు మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కాకలమర్రి ప్రదీప్ రావు, పాయం జానకి రమణ, ముదుంబ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాల్చి బూడిద చేసిన సుపారి గ్యాంగ్...

**గోవిందరావుపేట ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈ నెల 3న పరకాలకు చెందిన ఒక వ్యక్తిని తీసుకువచ్చి హతమార్చి కాల్చి బూడిద చేసి న సంఘటన జరిగింది. క్రైమ్ వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శిరం శెట్టి వెంకటేశ్వర్లు 31 పరకాల కు చెందిన దంపతుల విషయంలో ఐదు లక్షల సుపారీ తీసుకొని ఈ దుర్ఘటనకు పాల్పడినట్లు తెలుస్తోంది. ఈనెల మూడున సదరు వ్యక్తిని పరకాల నుండి తీసుకువచ్చి మద్యం తాపించి ఫ్రూట్ ఫారం ఏరియాలో పెట్రోల్ తో తగలబెట్టి, కాలిపోగా మిగిలిన ఎముకలను దెయ్యాలవాగులో కలిపినట్లు తెలుస్తోంది. పరకాల పోలీసులతోపాటు స్థానిక పోలీసులు బుధవారం పూర్తిస్థాయిలో విచారణ జరిపారు. నేరం అంగీకారం అయినప్పటికీని మరికొన్ని వివరాల దృష్ట్యా గురువారం మీడియా ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలతోనే మానవ వికాసం

**నడికుడ,ఏప్రిల్ 15 (ప్రభత వార్త):**

ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల వల్లనే సమాజంలో మానవ వికాసం జరుగుతుందని కౌకొండ గ్రామసర్పంచ్ ఓదెల శ్రీలతభాస్కర్ పేర్కొన్నారు. ప్రాథమిక పాఠశాల కౌకొండ నుండి నలుగురు విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికైన సందర్భంగా వారికి అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని బడిఈడు పిల్లలందరు ప్రభుత్వబడిలో చేరి మంచి విద్యను ఆర్జించి ఊరికి మంచి పేరు తేవాలని సూచించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావులరమేష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా మాపాఠశాలలో విధ్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తూ ఇప్పటి వరకు 10మంది విధ్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపికయ్యేందుకు కృషి చేశామన్నారు ప్రభుత్వబడిలోనే మానవీయకోణంలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు రాబోయే విద్యాసంవత్సరంలో



గ్రామంలోని విద్యార్థులందరు ప్రభుత్వబడిలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు అంతరాలు లేని విద్యకోసం సరియైన మానవసమాజ నిర్మితం కోసం హామీ పడుతున్నట్లు భవిష్యత్ లో మరిన్ని గురుకుల సీట్లు సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు గురుకులానికి ఎంపికైన విద్యార్థులను మెడల్స్ తో సన్మానించారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానప్రసునాంబ, ఉపాధ్యాయులు రాజేందర్,మనోహర్,సర్దార్, లావణ్య,గోపి,సాంబరాజు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలి

**పరకాల ఏప్రిల్ 15 (ప్రభాత వార్త )**

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పరకాల ఎస్ఐ రమేష్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన-ప్రగతి కార్యాచరణలో భాగంగా పరకాల బస్టాండ్ కూడలి వద్ద బుధవారం సీఐ క్రాంతి కుమార్ నేతృత్వంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత కార్యక్రమంలో రమేష్ పాల్గొన్నారు. పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద విద్యాలయ పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియమావళి పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ ట్రాఫిక్ నియమాలి ఉల్లంఘన చేయకుండా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు ప్రతి వాహనాదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలిపారు. 21



సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ పొందాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని విద్యార్థులకు తెలిపారు.రోడ్డు దాటేటప్పుడు కేవలం సిగ్నల్ ఉన్న చోట్లే దాటాలని సూచించారు. అలాగే,బైక్‌పై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయాన్ని విద్యార్థులు తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యాలయ పాఠశాల పి ఈ టి సుధీర్, డ్యాన్స్ మాస్టర్ అనిల్, ప్రభుత్వ బాలుర పాఠశాల పీఈటీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## వ్యాసరచన పోటీలో అక్షిత కు మొదటి బహుమతి

**ప్రిల్ 15, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

వరంగల్ ఎల్బి కళాశాల ఎన్సిసి 10వ తెలంగాణ బెటాలియన్ ఆర్మీ వింగ్ నుండి జి .అక్షి త కు వ్యాసరచన పోటీల్లో వరంగల్ గ్రూప్ అంతర్ కళాశాల పోటీలో మొదటి బహుమతి సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అరుణ డిహెచ్ రావు తెలిపారు. హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్సిసి "అస్త్ర 2026" అంతర్ కళాశాలల పోటీలు నిర్వహించినట్లు అందులో ఎల్బీ కళాశాల రెండవ సంవత్సరం చదువుతున్న జి. అక్షి త వ్యాసరచన పోటీల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టాపిక్ లో మొదటి స్థానం సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ప్రతిభ ఆధారంగా ఈ అరుదైన అవకాశం వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ కళాశాల



ప్రాంగణంలో జి అక్షి తను అభినందించారు. ప్రతిభలో అక్షి త మొదటి నుంచి ముందంజలో ఉందని పోటీ తత్వాన్ని అలవర్చుకొని విజయాలను సులభంగా చేదించాలని అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించొచ్చు అని ప్రిన్సిపాల్ తెలిపారు . ఈ కార్యక్రమంలో కెప్టెన్ డాక్టర్ ఎం సదానందం, మహేకు, హరి లోకేష్, సమీర్, అజయ్, మనోజ్, అయాన్ పాషా అభినందన కార్యక్రమంలో పాల్గొన్నారు

## మహిళా బిల్లు కొత్త శకానికి నాంది

**పరకాల ఏప్రిల్ 15 (ప్రభాత వార్త**

)మహిళా బిల్లు కొత్త శకానికి నాంది అని బీజేపీ మహిళా మోర్చా నాయకురాలు వేముల సుధారాణి ఒక ప్రకటనలో తెలిపారు. లోక్‌సభ, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వు చేయడం మహిళా సాధి కారితకు ఒక ముందడుగు అని తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో సమర్థ వంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, దీనికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని తెలిపారు.గతంలో భారతదేశాన్ని పాలించిన వీరనారీమణుల చరిత్రను గుర్తు చేస్తూ, మహిళలు అధికారంలో ఉన్నప్పుడు రాజ్యాలు సుభిక్షంగా ఉండేవని, ప్రస్తుత కాలంలో కూడా రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి వంటి కీలక పదవుల్లో మహిళలు తమ సామర్థ్యాన్ని చాటుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం ఈ బిల్లును నూతన పార్లమెంట్ భవనంలో ఆమోదించడం ఒక అద్భుతమైన చారిత్రక ఘట్టమని సదా రాణి కొనియాడారు. సమాజంలో మహిళా నాయకత్వం అనేది కేవలం రాజకీయ అవసరం మాత్రమే కాదని, అది సామాజిక పురోగతికి ప్రాథమిక అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఈ బిల్లు ద్వారా కేవలం రాజకీయ సాధికారత మాత్రమే కాకుండా, విధాన నిర్ణయాల్లో మహిళల భాగస్వామ్యం పెరిగి




దేశవ్యాప్తంగా సమగ్ర మార్పులు వస్తాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. తమ పార్టీ ఈ విప్లవాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల ఒక మహిళగా తాను గర్వపడుతున్నానని, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి ఈ రిజర్వేషన్లు అమలులోకి రావడం ద్వారా భారత ప్రజాస్వామ్యం మరింత పటిష్టం కానుందని ఆమె వివరించారు

## గంటూర్ పల్లి లో హెల్మెట్ ల పంపిణీ

**.హసన్ పర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండలంలోని గంటూరుపల్లి గ్రామ పంచాయతీ గ్రామ సభలో గ్రామ సర్పంచ్ చల్ల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో గుంటూరు పల్లి గ్రామస్తులు మోటారు వాహనాలు కలిగిన వారు అందరూ 100!! తప్పకుండా హెల్మెట్లు ధరించి ప్రయాణం చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఇట్టి తీర్మానంకు అనుగుణంగా కాజీపేట ఏసీ పి పింగిలి ప్రశాంత్ రెడ్డి 100 హెల్మెట్లు గంటూరుపల్లి గ్రామ ప్రజలకు బుధవారం పంపిణీ చేశాడు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ యువకుడు , ఉత్సాహవంతుడు గ్రామ సర్పంచ్ చల్ల రాకేష్ రెడ్డి గ్రామస్థుల రక్షణ కోరుతూ హెల్మెట్లు బహుకరించడం అభినందనీయమని అన్నాడు. ప్రజలు సైతం తప్పకుండా హెల్మెట్లను ధరించే ప్రయాణం చేయాలని వారికి సూచించాడు .ఇట్టి కార్యక్రమంలో హసన్ పర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు , ఎస్సై । దేవేందర్ , ఉప సర్పంచ్, పంచాయతీ రాజ్ ఏఈ ,గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.







## 99రోజుల కార్యచరణ ప్రణాళిక పై అవగాహన సదస్సు.

**..నడికూడ ఏప్రిల్ 15(ప్రభత వార్త):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ ప్రణాళిక (యాక్షన్ ప్లాన్) లో భాగంగా వివిధ పథకాల అమలులో పాలనలో ప్రజల భాగస్వామ్యము పెంపొం దించడానికై నేడు గురువారం రోజున ఉదయం 10:00 గంటలకు నడికూడ రైతు వేదికలో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేసామన్నారు. మండల పరిధిలోని గ్రామాల ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల,ప్ర తినిధులు, ప్రజలు,యువజన సంఘాలు,మహిళ సంఘాల సభ్యులు,ఎన్జీవోలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నడికూడ మండల ఎంపిడిఓ రామ రామకృష్ణ ప్రకటనలో తెలిపారు.



## దడవాయి నూతన కమిటీ ఎన్నిక

**పరకాల ఏప్రిల్ 15 (ప్రభాత వార్త )**

పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ సిఐటియు అనుబంధ దడవాయి నూతన కమిటీ ఎన్నికని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా పసుల సదయ్య, ప్రధాన కార్యదర్శిగా మంద రాజయ్య, ఉపాధ్యక్షునిగా జిల్లెల్ల రవీందర్, సంయుక్త కార్యదర్శిగా కోయిల స్వామి, ఆర్గనైజర్ గా కొమ్ముల సదానందం, కోశాధికారిగా మధురకవి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా పసుల కమలాకర్ బోట్ల భద్రయ్య, గౌరవ అధ్యక్షునిగా ఎలుకటి మహేందర్, సలహాదారులుగా కన్నూరి ప్రభాకర్, కొమ్ముల శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## విజ్ఞాన జ్యోతి యాత్ర విజయవంతం

**హసన్ పర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త.**

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా 500 టూ వీలర్స్ ,4000కు పైగా ప్రజలతో విజ్ఞాన జ్యోతి యాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు ,అంబేద్కర్ వాదులు ,అన్ని కుల సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపాడు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామంటూ విజ్ఞాన యాత్రకు సంఘీభావం తెలిపిన నగర ప్రజలకు, ముఖ్యంగా యువతకు ఆయన అభినందనలు తెలిపాడు. ఈ విజ్ఞాన జ్యోతి యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశాడు. ప్రజల్లో సమానత్వం, న్యాయం , విద్య అనేవి మనకు దారి చూపించే దివిటీలుగా ఎమ్మెల్యే అభివర్ణించాడు.



## రోడ్డు ప్రమాదాల నివారణ పై పోలీసుల అవగాహన సదస్సు

**రామన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష యంగా ఎరైవ్ ఎలైవ్ కాంపెయిన్ 2026 కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశానుసారం బుధవారం పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులచే స్థానిక సుభాష్ సెంటర్లో మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా సి.ఐ ఎన్ .వెంకటేశ్వర్లు, ఎస్సై డి. నాగరాజు లు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపకూడదు అని, ఫోర్ వీలర్ అయితే కచ్చితంగా సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణం నేరమని తెలిపారు. . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపాధ్యాయుల ప్రశంస

గీసుగొండ ప్రభాతవార్త



జెడ్పీహెచ్ఎస్ ఎలుకుర్తి(హవేలీ) లో స్పోక్ టీచర్ శ్రీ పూస కిషోర్ కు, విద్యార్థులకు సత్కారం.ఏప్రిల్ 15: జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ఎలుకుర్తి(హెచ్) లోని విద్యార్థులు ఆన్ లైన్ విద్యారంగంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ (ఐఐటీ మద్రాస్) సెంటర్ ఫర్ అవుట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్ నిర్వహించిన 'ది ఫండమెంటల్స్ ఆఫ్ ఏరోస్పేస్' అనే 8 వారాల సర్టిఫికేషన్ కోర్సును విద్యార్థులు మంద తరుణ్, ముత్యాల సాత్విక, మంద రామ్ చరణ్, పోడిశెట్టి లక్ష్మీ ్ర చరణ్ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్.పి. రంగనాథ్ ఆధ్వర్యంలో పాఠశాలలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోక్ టీచర్ (సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్) శ్రీ పూస కిషోర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కోర్సుకు విద్యార్థులను ప్రోత్సహించడంలో, వారికి మార్గదర్శకత్వం వహించడంలో శ్రీ కిషోర్ కృషి అమూల్యమని ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు ముత్యాల సాత్విక, మంద తరుణ్, మంద రామ్ చరణ్, పోడిశెట్టి లక్ష్మీ ్ర చరణ్ లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించారు. ఐఐటీ మద్రాస్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ నుండి సర్టిఫికేట్ సాధించడం పాఠశాలకు, ప్రాంతానికి గర్వకారణమని హెడ్ మాస్టర్ శ్రీ రంగనాథ్ అన్నారు. ఇతర విద్యార్థులు కూడా ఈ స్ఫూర్తితో ఆధునిక విద్యా ప్రక్రియల్లో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

## మొక్కజొన్న కొనుగోళ్లలో జాప్యం జాతీయ రహదారిపై బీజేపీ నేతల రాస్తారోకో

వర్ధన్నపేట,ప్రభాతవార్త /ఏప్రిల్ 15



ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నిరసిస్తూ, వారికి మద్దతుగా బీజేపీ నాయకులు మంగళవారం వర్ధన్నపేటలో ధర్నా చేపట్టారు. మండలం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో పి.ఏ.సి.ఎస్ అధికారులపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు కొనుగోలు కేంద్రానికి తెచ్చిన పంటను తూకం వేయడంలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారు. కాంటాలు పూర్తయిన పంటను గోదాములకు తరలించడానికి అవసరమైన లారీలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని. దీనివల్ల రైతులు రోజుల తరబడి మార్కెట్లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందని ఆగ్రహం చెందిన రైతులు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు రైతులకు మద్దతుగా జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. వెంటనే రవాణా సౌకర్యాలు కల్పించి, కాంటాలను వేగవంతం చేయాలని అన్నారు. సమాచారం అందుకున్న వర్ధన్నపేట ఎస్సై సాయి బాబు ఘటనా స్థలానికి చేరుకుని రైతులతో మాట్లాడి సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణమే రవాణా ఇబ్బందులను తొలగించి కాంటాలు సజావుగా సాగేలా చూడాలని తెలిపారు. ఎస్సై హామీతో నాయకులు, రైతులు తమ ధర్నాను విరమించారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, వద్దే దేవేందర్, మహిళా నాయకురాలు సొల్లేటి హైమావతి పాల్గొన్నారు.

## జెడ్ పి హెచ్ ఎస్ మచ్చాపూర్ లో స్పెషల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ శ్రీమతి బోడకుంట్ల మానస ప్రకాష్ విద్యార్థులచే ర్యాలీ ప్రారంభించారు. ఉదయం ఎనిమిదిన్నరకు గ్రామ వీధులలో తిరుగుతూ మూడు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ బడిలో ఎల్కేజీ,యూకేజీలలో చేర్పించాలని. హెల్మెట్ ధరించి ప్రాణాలను రక్షి ంచుకోవాలని, అతివేగము ప్రాణాంతకం అని, మద్యం సేవించి వాహనము నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ ను పాటించాలని, ఇండికేటర్స్ ను ఉపయోగించాలని విద్యార్థుల ఎన్రోల్మెం టును ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో వాడవాడలా తిరిగారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవీందర్, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు అన్నపూర్ణ, మాధవి, తిరుపతిరెడ్డి, సురేఖ, పద్మజ, అంగన్వాడి టీచర్, రాజు, విద్యార్థిని, విద్యార్థులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలను పాటించండి సురక్షితంగా గమ్యం చేరండి

### వర్ధన్నపేటలో ఘనంగా రహదారి భద్రత అవగాహన సదస్సు

### ప్రతిజ్ఞ చేయించిన ఎస్సై సాయిబాబు

వర్ధన్నపేట/ఏప్రిల్ 15 ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనారిటీ పాఠశాల, శ్రీ అరబిందో, పుస్కోస్ పాఠశాలల విద్యార్థులతో కలిసి వివేకానంద జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించి, ప్రజలకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు.

**హెల్మెట్ ప్రాణ రక్షా కవచం ఎస్సై ఎన్. సాయిబాబు**

ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ, వాహనదారులు తమ కుటుంబ బాధ్యతను గుర్తెరిగి ప్రయాణించాలని సూచించారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ప్రమాదంల్లో కాలు, చేయి విరిగితే కృత్రిమ అవయవాల సహాయంతో బ్రతకవచ్చని, కానీ తలకు గాయమైతే ప్రాణాలు కాపాడటం అసాధ్యమని హెచ్చరించారు. కుటుంబ సభ్యుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబంధనలు పాటించాలని కోరారు.

**అరైవ్ అలైవ్ ప్రతి ఒక్కరి ఎంఈఓ శ్రీధర్**

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అరైవ్ అలైవ్ నినాదంతో సురక్షి త ప్రయాణాన్ని అలవాటు చేసుకోవాలని ఎంఈఓ శ్రీధర్ పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, పట్టణ ప్రజలతో కలిసి ఎస్సై సాయిబాబు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు,పోలీస్ సిబ్బంది దామోదర్,అజేయ,రాజేష్ పట్టణ ప్రజలు, యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేయూ యూత్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

కాకతీయ యూనివర్సిటీలో యూత్ స్పోర్ట్స్ ఫెస్టివల్ ఘనంగా ప్రారంభమైంది. స్పోర్ట్స్ బోర్డ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీ సహకారంతో, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ క్రీడాపోటీలను కేయూ వీసీ ప్రొ.ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం స్పోర్ట్స్ గ్రౌండ్ లో ప్రారంభించి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు యువతకు మానసిక శారీరక ఆరోగ్యాన్ని అందిస్తాయని తెలిపారు. డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొ.మామిడాల మాట్లాడుతూ టోర్నమెంట్ల నిర్వహణ బాధ్యతలను స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొ.వెంకయ్య, ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి. భాస్కర్ కన్వీనర్లుగా చేపట్టగా, యూత్ వెల్ఫేర్ ఆఫీసర్లు డా.బి.నిరంజన్ శ్రీనివాస్, డా.టి. రాధిక కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారని ఆచార్య ఇస్తారి తెలిపారు. పాలకమండలి సభ్యులు, వివిధ పరిపాలన అధికారులు, విభాగాధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## నెట్ బాల్ క్రీడను స్పోర్ట్స్ కోటాలో వినియోగించుకోవాలి

### మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి

వరంగల్ సిటీ ఏప్రిల్ 15 ప్రభాతవార్త



నెట్ బాల్ క్రీడను స్పోర్ట్స్ కోటాలో వినియోగించుకోవాలని మాజీ షాప్ డైరెక్టర్, గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి అన్నారు. బుధవారం నగరంలోని వరంగల్ జిల్లా నెట్ బాల్ అసోసియేషన్ ఓ సిటీ స్టేడియంలో జిల్లా కమిటీ నియామకం జరిగింది. ఈ కార్యక్రమానికి డి.ఎస్.డి.వో అనిల్ కుమార్ మాజీ షాప్ డైరెక్టర్ రాజనాల శ్రీహరి, ఒలంపిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కైలాస్ యాదవ్ లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా తోట పూర్ణచందర్ రావు, ఉపాధ్యక్షులు పోలెపాక ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా జిల్లా రమేష్, కోశాధికారిగా లిల్లీ ఫ్లొరెన్స్, జాయింట్ సెక్రటరీగా మోనిక గౌడ్, ఈ శ్రీనివాస్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు నూతన కమిటీని అభినందిస్తూ మాట్లాడారు. క్రీడల్లో నెట్ బాల్ జాతీయ స్థాయిలో రాణించాలని విద్యతోపాటు క్రీడలను సమానంగా స్వీకరించాలని అన్నారు. నెట్ బాల్ క్రీడను స్పోర్ట్స్ కోటాలో వినియోగించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షునికి ఘన స్వాగతం

### శాలువాతో సత్కారించిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

వరంగల్ సిటీ ఏప్రిల్ 15 ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి గ్రేటర్ వరంగల్ మహానగరానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును జిల్లా పార్టీ కార్యకర్తలు అభిమానులు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్ శ్రీమతి గందే కల్పన నవీన్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మార్పుతో నూతన ఉత్సాహం వచ్చిందని సీనియర్ నాయకులు అధ్యక్షులుగా పార్టీ కార్యకర్తలకు సరైన న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో ఇలాంటి సమావేశాలు ప్రజల్లో అభిమానుల్లో మనో ధైర్యాన్ని నింపుతుందని అన్నారు. ఇదే వేగంతో ముందుకు వెళ్తే రాబోయే వరంగల్ నగర మేయర్ పీఠం బిజెపి కి సొంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# నిబంధనలకు పాతర..!

**- "లోటస్" హాస్పటల్ అక్రమాలపై కలెక్టర్‌కు కౌన్సిలర్ ఫిర్యాదు**
**- రూ.10లక్షల పన్ను ఎగవేత**
**- యాజమాన్యంపై చర్యలకు కౌన్సిలర్ పాండు డిమాండ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ పట్టణంలోని "లోటస్" హాస్పిటల్ చుట్టూ అక్రమాల ఉచ్చు బిగుస్తోంది. అనుమతులు ఒకరకంగా తీసుకుని, నిర్మాణం మరోలా చేస్తూ నిబంధనలను యథేచ్ఛగా తుంగలో తొక్కిన వైనం వెలుగులోకి వచ్చింది. అదేవిధంగా తప్పుడు పత్రాలతో బ్యాంకులకే బురిడీ కొట్టించారని, రూ.10లక్షల పన్నుకూడా ఎగనామం పెట్టారని, ఈ అక్రమ నిర్వహణపై 15వ వార్డు కౌన్సిలర్ మారబోయిన పాండు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పట్టణంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

**- ఆరోపణల పరంపర ఇదీ..:**

అనుమతి ఒకటికి.. నిర్మాణం మరొకటి... జి+2 నివాస భవనంగా అనుమతి పొంది, ఏకంగా జి+4 అంతస్తులు నిర్మించి నిబంధనలను బేఖాతరు చేశారు. నివాస గృహంగా చూపిస్తూ భారీస్థాయిలో కమర్షియల్ పన్నులను ఎగ్గొట్టారు.

**- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి..:**

గత నాలుగేళ్లుగా కమర్షియల్ పన్నులు, మెడికల్ షాపులు, ల్యాబ్ ట్రేడ్ లైసెన్స్ ఫీజులు చెల్లించకుండా మున్సిపాలిటీకి దాదాపు రూ.10లక్షల మేర నష్టం కలిగించినట్లు కౌన్సిలర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

**- బ్యాంకులకు బురిడీ..:**

ఈ హాస్పిటల్ యాజమాన్యం ఏదైనా డబ్బులతో కొనొచ్చు అనే ఉద్దేశ్యంతో మున్సిపల్ అధికారులను తప్పుదోవ పట్టించి అట్టి భవనంపై బ్యాంక్ ఋణం తీసుకొని, బ్యాంక్ ఆఫీసర్లను సైతం మోసం చేశారని పేర్కొన్నారు.

**- ప్రాణాలతో చెలగాటం..:**

అత్యంత కీలకమైన ఫైర్ ఎన్ఓసీ లేకపోవడం, ఫైర్ ఎగ్జిట్ మార్గాలు పాటించకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. నిబంధనలు లేని భవనంలో



వైద్యసేవలకు అనుమతులు ఎలా ఇచ్చారని అధికారులను నిలదీశారు. ఆనాటి డి.ఎం. అండ్ హెచ్.ఓ. అధికారిపై తగిన చర్యల తీసుకొని హాస్పిటల్ అనుమతులు రద్దు చేయవల్సిందిగా కోరారు.

**- అధికారుల అండదండలు...?**

కేవలం 10రోజుల్లోనే భవనం పూర్తయినట్లు చూపి తప్పుడు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు పొందడంలో కొందరు అధికారుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగం చేస్తూనే ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహిస్తున్న వారిబాగోతాన్ని కూడా బయటపెట్టాలని ఆయన ఈసందర్భంగా డిమాండ్ చేశారు. అక్రమాల పుట్టగా మారిన లోటస్ హాస్పిటల్ అనుమతులను వెంటనే రద్దుచేసి, బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ పాండు ఈ సందర్భంగా కలెక్టర్‌ను కోరారు.

-

# అక్రమ ఇసుకరవాణాపై ఉక్కుపాదం

**- ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జిల్లాలో ఇసుక, గ్రావెల్ తరలింపు ప్రక్రియపై డీసీపీ రాజ మహేంద్రనాయక్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా మైనింగ్, రవాణా, ఇంజనీరింగ్, నీటిపారుదల శాఖల అధికారులతో బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇసుక, గ్రావెల్ రవాణాకు మాత్రమే అనుమతులు ఇవ్వాలని స్పష్టం చేశారు. కమర్షియల్, నాన్‌కమర్షియల్ అవసరాల కోసం ఇసుక వినియోగంలో కూడా నిర్దిష్ట మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇసుక రీచ్‌లవద్ద పోలీసు అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని ఆదేశించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా నిరోధానికి రెవెన్యూ, పోలీస్, మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగేలా అన్నిశాఖలు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌ల ద్వారానే ఇసుకను తరలించాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో డీపీఓ వెంకట్ రెడ్డి, ఏడీ మైన్స్ విజయ్‌కుమార్, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, నీటి పారుదలశాఖ అధికారి ప్రవీణ్, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లకేంద్రాలు సజావుగా నిర్వహించాలి

జనగామ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై అదనపు కలెక్టర్ బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యాసంగి 2025-26 సీజన్‌కు సంబంధించి 236 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లు చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్నికొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. 2025-26 వానాకాలం, యాసంగికి సంబంధించిన ధాన్యాన్ని సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) డెలివరీ ప్రక్రియను వేగవంతంచేసి, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సరిగా నిర్వహించాలని, అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. రైతులు తమపంటను సకాలంలో విక్రయించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే తేమశాతం, తూకం, చెల్లింపుల విషయంలో పారదర్శకత పాటించాలని, ధాన్యంసేకరణలో ఎటువంటి అవకతవకలు జరగకుండా పర్యవేక్షణను



కట్టుదిట్టం చేయాలని, టార్పాలిన్‌లు, గన్నీ సంచులు సరిపడా అందుబాటులో ఉంచాలని, ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించేలా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో డీఎం సీఎస్ హథీరాం, ఆర్టీవో శ్రీనివాస్ గౌడ్, డీఏఓ అంబికాసోనీ, డీసీఎస్ఓ పావని, అడిషనల్ డీఆర్డీఓ నూరుద్దీన్, డీసీఓ కోదండరాములు అధికారులు పాల్గొన్నారు.

## సిద్ధేశ్వర ఆలయ ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొడవటూరు శ్రీ సిద్ధేశ్వర ఆలయ నూతన ధర్మకర్తల మండలి నియామకానికి దేవాదాయ ధర్మాదాయశాఖ కసరత్తు ప్రారంభించింది. దేవాదాయ శాఖ కమిషనర్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి చిందం వంశీ బుధవారం తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములు కావాలనుకునే వారు, ఆధ్యాత్మిక చింతన కలిగిన భక్తులు, గ్రామస్తులు ఈ కమిటీ సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు పత్రాలను పూర్తి చేసి, తగిన ఆధారాలతో నల్గొండ లోని దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాల్సి ఉంటుందని, నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుండి 20 రోజులలోపు దరఖాస్తులు సహాయదేవాదాయ శాఖ, నల్గొండ కమిషనర్ కార్యాలయం, అందించాల్సి ఉంటుందన్నారు. గ్రామస్తులు, భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జనగామ వార్త



## రైల్వే ఆర్వోబీ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి



జనగామ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :

పెంబర్తిలో నిర్మించనున్న ఆర్ఓబీ కింద భూ సేకరణ ప్రక్రియ, ఇసుక తరలింపుపై బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రైల్వే, రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ అండర్ బ్రిడ్జ్, రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మించేందుకు గాను క్షేత్రస్థాయిలో ఉన్న అవకాశాలను గుర్తించి, సమన్వయంతో తనిఖీలు చేపట్టి, నివేదికను సమర్పించాలని అదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో గోపీరామ్, రైల్వే అధికారులు శేషాచారి, స్మామ్రాట్ రాయ్, ఆర్ అండ్ బి ఈఈ సరితా రాణి, జి సెక్షన్ సూపరింటెండెంట్ చంద్ర మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

జనగామ టౌన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



జనగామ పట్టణంలోని గ్రెయిన్ మార్కెట్ పరిసర ప్రాంతాలలో నివసిస్తున్న గ ం డి సే వా న ం ల కు ం చిన్నపిల్లలకు అరటిపండ్లు పంపిణీచేసి దేవరాజుల బాలశివుడు జన్మదిన వేడుకలు ఘనంగా జ ర ం వు కు ం న్నా ర ం. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్‌రాజ్ మాట్లాడుతూ ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న దేవరాజుల బాలశివుడుకి అమ్మ ఫౌండేషన్ టీం తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతీఒక్కరు మీ గ్రామస్థాయి పట్టణస్థాయిలో నిరాశ్రయులకు అనాథలకు నిరుపేద కుటుంబాలకు ఆహారాన్ని, అరటిపండ్లు, వస్త్రదానం చేసి పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని ప్రజలు యువత సామాజిక సేవా కార్యక్రమాలను భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు పండుగ నరేష్, కొత్తపల్లి భాస్కర్, కేమిడి ఉదయ్, బింగి నరసింహులు, ఎండి అఫ్రోజ్, సిద్ధిరాల చందు పాల్గొన్నారు.

## కొంపెల్లి అంబేద్కర్‌కు దళితరత్న అవార్డు

నర్మెట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా దళిత రత్న అవార్డు -2026ను హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఉత్సవాల కమిటీ చైర్మన్, రాష్ట్ర కన్వీనర్ జేరిపోతుల పరశురాములు చేతుల మీదుగా అందుకోవడం జరిగింది. మచ్చుపహాడ్ గ్రామంలోపుట్టి చిన్నతనం నుండి ఎన్నోసేవా కార్యక్రమాలు చేసుకుంటూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఐడియాలజీలో పనిచేసుకుంటూ మాదిగ జాతిలో పుట్టినందుకు జాతికోసం ఏదోఒకటి చేయాలనే ఆలోచనతో గౌరవ శ్రీమందకృష్ణ మాదిగ తలపెట్టిన దండోరా ఉద్యమంలో పాలి భావిస్తులై 2017 సంవత్సరంలో నర్మెట్ట మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా ఎన్నికై నర్మెట మండలంలో అన్నిగ్రామాలలో జాతినిమొత్తం బలోపేతంచేస్తూ ఎన్నో ఉద్యమాలు చేసి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో పాలిబాగాస్తుడై కేసులకు భయపడకుండా ఉద్యమాలుచేసి ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ వచ్చేంతవరకు కూడా ఉద్యమాన్ని ఆపకుండా వర్గీకరణ విజయసాధించడం జరిగిందన్నారు.

# మక్కజొన్న రైతుల ముఖం చూడని ప్రభుత్వం

**ఖానాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మక్కలను సకాలంలో కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖం చాటేయడం ఎంతవరకు సమంజసమని మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మివెంకటనర్సయ్య అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ ఖానాపూర్ మండలంలో 5000 ఎకరాలు మొక్కజొన్నలు రైతులు పండించారని దీన్ని కొనుగోలు చేయాల్సిన మార్క్ఫెడ్ ప్రభుత్వం నిమ్మకు నిరత్తినట్టు వివరించడం సిగ్గుచేటు అని అన్నారు. ఎమ్మెల్యే ప్రారంభం కంటే ముందు 20 రోజులు ఎమ్మెల్యే ప్రారంభం తర్వాత వారం రోజులైనా కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్లు వివరించడం ఏంటని ఇదేనా ప్రజాపాలన అంటూ ప్రశ్నించారు. మొక్కజొన్నలు ఎకరానికి దిగుబడి 4045 క్వింటాలు మక్కలు దిగుబడి వస్తుంటే ప్రభుత్వం ఎకరాకు 26 క్వింటాల మక్కలు అంటూ ప్రకటన చేయడం పట్ల వీరి అవగాహన ఏంటో అర్థం అవుతుందని ఎద్దేవా చేశారు. వాతావరణంలో మార్పులు వస్తున్న కూడా ఇంతవరకు ఒక్క గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు లేదని రైతుల స్పష్టం చేస్తున్నారని అన్నారు. పట్టా రైతులు కాకుండా, అసైన్డ్ భూముల్లో, ఆర్ఓఎఫ్ భూముల్లో మక్కలు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయమంటూ ప్రభుత్వం మార్క్ ఫైడ్ అధికారులు వింత ప్రకటనలు చేస్తున్నారని దీనిని వెంటనే విరమించుకొని మండల వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మార్క్ ఫైడ్ అధికారులు వెంటనే స్పందించి మూడు రోజుల్లో కొనుగోలను వేగవంతం చేయాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, బందారపు శ్రీనివాస్, యాకుబ్ పాషా, ఉప సర్పంచ్లు ఉప్పు రాజు, సింగు సుధాకర్, భూషబోయిన రాజు, మాజీ జెడ్పిటిసి గుగులోతు బాలునాయక్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ బాలు నాయక్, మాజీ సర్పంచ్ వల్లెపు సోమయ్య, మాజీ ఎంపిటిసి బోడ పూలునాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షులు అజహార్ పార్టీ నాయకులు ఆబోతు అశోక్, గుండ్లపల్లి విజయ్ మర్రి రామస్వామి, సిరిపోతుల వీరస్వామి, అన్నబోయిన శ్రీను, సతీష్, గొంది నరసయ్య, జాటోత్ హాలియా, గోపు హరి, బైరెడ్డి దామోదర్ రెడ్డి, భూక్య నవీన్, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా కూల్చివేత



**నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మున్సిపల్ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా తమ ఇంటి బేస్మెంట్ గోడను కూల్చివేయడం తగదని పట్టణంలోని 28వ వార్డు శివాజీ రోడ్డుకు చెందిన తాబేటి శ్రీనివాస్ ఆరోపించారు. ఇట్టి విషయమై శ్రీనివాస్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు ప్రకారం మున్సిపాలిటి ఆధ్వర్యంలో సైడు డ్రైనేజి కాల్వ నిర్మాణంలో భాగంగా మోరీలు తీసేసి అట్టి స్థలంలో కొత్త డ్రైనేజి నిర్మాణాలు చేపడుతున్నారు. కాని మా ఇంటి వద్ద మేము లేని సమయంలో పాత డ్రైనేజి ప్రమాణికంగా తీసుకొని నిర్మించాల్సి ఉండగా జేసిబితో ఇంటి గోడ బేస్మిట్‌తో సహా కూల్చివేశారని అన్నారు. 28వ వార్డు కౌన్సిలర్ కుమారుడు జూలూరి మనీష్ కక్ష పూరిత దోరణితో మున్సిపల్ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ఈ చర్యలు పాల్పడుతున్నాడని దీంతో నా ఇటి ముందు భాగం కూలిపోయే ప్రమాదం ఉందని ఇప్పటికైనా మున్సిపల్ కమీషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న చిన్నారి



**నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్న చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లికి చెందిన మాజీ సైనికులు చింతకింది శివకృష్ణ మోనిక దంపతులకు ముగ్గురు సంతానం కాగా.. మొదటి సంతానం కూతురు అక్షర 2020 జూన్ 3న జన్మించింది.. రెండవ సంతానం అర్జున్ 2022 జూన్ 3వ తేదీన జన్మించడం జరిగింది..అదేవిధంగా మూడవ సంతానం కుమారుడు ఆదిత్య కూడా 2024 జూన్ 3న జన్మించగా..మీరు ముగ్గురు ఒకే నెల ఒకే తేదీన రెండేళ్ల వ్యవధిలో జన్మించడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ 2026లో చోటు సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నందు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న చింతకింది అక్షర వారి తల్లిదండ్రులను మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మి రామానంద్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, మున్సిపల్ కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి, పొన్నాల మనిషా ప్రకాష్, శ్రీరామోజు రోజా రాణి, ఇస్లావత్ రమా గోపి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, 4వ వార్డు అధ్యక్షులు మంచినీళ్ల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు కొర్ర రాహుల్, ఉపూల శాలూమ్, దేవోజు హేమంత్, భూక్యా గణేష్, చీకటి శివమణి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ యువనాయకుడి జన్మదిన వేడుకలు



**నెక్కొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

నెక్కొండ మండల బీఆర్ఎస్ యువ నాయకుడు గోపగాని శ్రీకాంత్ పుట్టినరోజు వేడుకను నెక్కొండ మాజీ ఎంపీపీ, మాజీ తెలంగాణ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ సభ్యుడు గటిక అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి శ్రీకాంత్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివ కుమార్, పత్తిపాక మాజీ సర్పంచ్ ఎంపీటీసీ బొల్లెబోయిన వీరస్వామి యాదవ్, అప్పలరావుపేట మాజీ సర్పంచ్ వడ్డే సురేష్, మాజీ ఉప సర్పంచ్ వీరభద్రయ్య, కారింగుల సురేష్, సూలం సారయ్య, మురళి గౌడ్, సుభాష్ గౌడ్, ప్రభాకర్, శ్రీనాథ్ గౌడ్, శ్రవణ్, అక్కెనపెల్లి నవీన్ కుమార్, సుభాష్, సంపత్, అభి, వినోద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## గెలుపొందిన విజేతలకు బహుమతుల పంపిణి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



క్రికెట్ క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేత లకు ఎస్ఐ రాజేష్‌రెడ్డి చేతుల మీ దుగా బహుమతులు పంపిణి చేశారు. చెన్నారావుపేట గ్రామ శివారు రాజీవ్‌నగర్ కాలనీలో బర్ల దేవదాసు జ్ఞాపకార్థం టి-10 క్రికెట్ పోటీలు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ పోటీలు ముగియడంతో మంగళవారం రాత్రి బహుమతుల పంపిణి చేపట్టారు. ఇందులో చెన్నారావుపేట 11 తండర్ టీమ్ ప్రథమ, ఫ్రెండ్స్ యూత్ టీమ్ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. వారికి రూ.10116, మరో టీమ్‌కు 5116లు అందించారు. అలాగే బర్ల కార్తిక్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకున్నాడు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బర్ల దేవదాసు కుమారుడు శ్రీకాంత్ యూత్ సభ్యులతో కలిసి పోటీలు నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. ఇలానే యువకులు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా నిర్వహణకులు బర్ల శ్రీకాంత్, బర్ల అరుణ, కొనకటి రవి, ఆకులపల్లి నరేష్, నర్మెట్ట సాంబయ్య, ఈసంపెల్లి ఐలయ్య, కొమ్ముల బాబు, యూత్ అధ్యక్షుడు సింగిరెడ్డి అనిల్, ఉపాధ్యక్షులు జంగిలి రాజేష్, వ్యవస్థాపక అధ్యక్షులు సాదు నర్సింగరావు, సాదు రాజు, నర్మెట్ట యాదగిరి, గొల్లపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలి



**ఖానాపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని ఖానాపురం పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో విద్యార్థులు అరైవ్, అలైవ్ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమ నిబంధనలకు అనుగుణంగా వాహనాలు నడపాలని, హెల్మెట్, సీటుబెల్టు ధరించాలని, వేగంగా వాహనాలను నడపడం, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నపడం, పరిమితికి మించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాల భారిన పడే అవకాశం ఉందని వారు నినాదాలతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ఎం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాగృతిలో చేరిన పంజాల శ్రీరామ్

**నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



నర్సంపేట నియోజకవర్గం బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సంపేట మున్సిపాలిటీ 29వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన పంజాల శ్రీరామ్ బిజెపి పార్టీకి రాజీనామా చేసి హైదరాబాదులోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో పార్టీలో చేరారు. భవిష్యత్తులో పార్టీగా అవతరించబోయే తెలంగాణ జాగృతిలో పార్టీ నిబంధనలకు లోబడి పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు. ఈ చేరికకు సహకరించిన నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ తడిగొప్పుల మల్లేష్‌కి, జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన చారికి, రాష్ట్ర జిల్లా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**నెక్కొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



నెక్కొండ అంగన్వాడీ టీచర్ రాపాక మంజుల తల్లి సరోజన అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, సుధానపు సారయ్య, ఈదునూరి వెంకన్న, బొల్లపల్లి శ్రవణ్, తిప్పాని శుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోండి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



గ్రామానికి దానంగా ఇచ్చిన భూమిని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ దొనకల మధుగౌడ్, మాజీ సర్పంచ్ బండి బాలరాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మండలంలోని అమీనాబాద్ గ్రామంలో తన నానమ్మ దొనికల బాలమణి పేరుమీద ఉన్నటువంటి అరగుంట భూమిని ప్రభుత్వ అవసరాల కోసం గ్రామానికి 2017లో ఇవ్వడం జరిగిందన్నారు. నాటి తహసీల్దార్ సమక్షంలోనే ఇచ్చామన్నారు. అట్టి స్థలాన్ని ఇదే గ్రామానికి చెందిన నెక్కొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం అతని సోదరి కళావతిలు కబ్జా చేశారన్నారు. ఇట్టి స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టారన్నారు. ఇదే విషయంపై పలుమార్లు అడిగినా ఏం చేసుకుంటారో చేసుకోండని మమ్మల్నే బెదిరిస్తున్నారన్నారు. కాగా విషయాన్ని స్థానిక సర్పంచ్, తహసీల్దార్, ఎంపిడిలోకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి కబ్జా చేస్తున్న ఘటనలపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



బయ్యారం మండలం కొత్తపేట గ్రామ పంచాయతీలో దేశిని కొమురయ్య దశదిన కర్మకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుమారులు దేశిని రాంబాబు, నగేష్, శ్రీనులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్, సపవత్ రాందాస్ నాయక్, సర్పంచ్ లింగానాయక్, వార్డు సభ్యులు సురేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సీసీ కెమెరా పర్యవేక్షణలో బయ్యారం పెద్దచెరువు

**బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



బయ్యారం పెద్దచెరువు వద్ద రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు అనధికారంగా తూములను వదిలి నీటిని వృధా చేయడం గత మూడురోజులుగా జరుగుతున్నట్లు సమాచారం. తూములను వదలడం ద్వారా పంటపొలాలకు అందాల్సిన నీరు వృదా అవుతుండడంతో యాసంగి పంటలకు తగిన నీరు అందక ఇబ్బందులు పడొచ్చని గమనించిన నీటిపారుదల శాఖ అధికారులు సమస్యను నివారించుటకు, చెరువు భద్రతను మెరుగు పరుచుటకు తూము సమీపంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు నీటిపారుదల శాఖ డిఈఈ నాగార్జున సాగర్ బుధవారం తెలిపారు.

## మరిపెడ మాకుల జాతరలో భక్తుల సేవలో వైద్యశిభిరం

**మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:**



మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో జరుగుతున్న మాకుల జాతరను పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిభిరాన్ని ఏర్పాటు చేశారు. జాతరకు వేలాదిగా తరలివస్తున్న భక్తులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ప్రమాదాలు సంభవించినా తక్షణమే వైద్య సేవలు అందించేందుకు ఈ శిభిరాన్ని సిద్దం చేసినట్లు రవి తెలిపారు. భక్తులు అనారోగ్యానికి గురైన సందర్భంలో ఆలస్యం చేయకుండా శిభిరంలోని వైద్య సదుపాయాలను వినియోగించుకోవాలని సచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు స్వామి, కిరణ్‌సాగర్, ఏఎన్ఎంలు నాగమణి, శ్రీదేవి, నర్సబాయి, ఆశా ఆరోగ్య కార్యకర్తలు పాల్గొని భక్తులకు వైద్య సేవలు అందిస్తున్నారు. శిబిరంలో అత్యవసర మందులు, ప్రాథమిక చికిత్స పరికరాలు అందుబాటులో ఉంచినట్లు ఆరోగ్య సిబ్బంది వెల్లడించారు.

## మరిపెడ మాకుల వెంకటేశ్వరస్వామి జాతరలో పారువేట

**మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:**

మరిపెడలో నిర్వహిస్తున్న మాకుల వెంకటేశ్వర స్వామి జాతరలో భాగంగా నాడు జరిగిన పారువేట, బండ్లు తిరుగు కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. వేలాది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మరిపెడ సీఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సైలు వీరభద్ర రావు, సంతోష్ పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టి ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయ సిబ్బంది, స్థానిక నిర్వహకులు, భక్తులు సమిష్టిగా సహకరించుకోవడంతో పారువేట వేడుక విజయవంతంగా ముగిసింది.

## హెల్మెట్ వినియోగంపై అవగాహన సదస్సు

**మరిపెడ,ఏప్రిల్15,ప్రభాతవార్త:**




మండలంలోని ఆనేపురం స్టేజి వద్ద గల భారతీ విద్యామందిర్ హైస్కూల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పై కోటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో హెల్మెట్ అత్యంత కీలకమన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు రవినాయక్, సర్పంచ్‌లు యాకయ్య, కాంతమ్మ, అమ్మనాయక్, మండల నాయకులు ఉపేందర్, బిక్షపతి, పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్‌రెడ్డి, రెడ్డినాయక్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించి అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## రేగులగూడెం పంచాయతీ అంగన్వాడీల్లో పోషణ పక్షోత్సవాలు

**కాటారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాల కార్యక్రమాలు బుధవారం విజయవంతంగా నిర్వహించారు. గంగారం సూపర్‌వైజర్ వీణ హాజరై, పోషకాహార ఆవశ్యకతలను వివరించారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. సమతుల్య ఆహారం ద్వారా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందన్నారు. పోషకాహారం మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి పునాది అని వీణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలింతలు, గర్భిణులతో పోషణ పక్షోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలారపు వెంకటస్వామి, అంగన్వాడీ టీచర్లు అన్నపూర్ణ, ప్రమీల, దివ్య, రోజా, ఏడబ్ల్యూఎచ్ తులసి, వార్డు సభ్యురాలు మంతెన తేజశ్రీ, యూత్ అధ్యక్షుడు మంతెన అనిల్, అధిక సంఖ్యక మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ట్సకాలేజీ అధ్యాపకులకు ఐటిసి సర్టిఫికేట్స్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

ప్రీమియర్ బ్యాంకర్ మీద 21రోజులు జరిగిన ఐటీసి ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కి స్పోక్‌గా మెంటార్‌లుగా వ్యవహరించిన కామర్స్ అధ్యాపకులు డా.స్వామి, డా.సునీత, డా.మయూరి శ్రీవాస్తవలకు ఐసీటీ ద్వారా అందిన సర్టిఫికెట్లను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి అందచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.ఎల్. జితేందర్, అధ్యాపకులు పాల్గొని సర్టిఫికెట్ పొందిన వారిని అభినందించారు.




## జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మానవ విలువలు ప్రొఫెసర్ కె. లక్ష్మీనారాయణ

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త,ఏప్రిల్ 15:**



ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందుతుందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రొఫెసర్ కె. లక్ష్మీ ్మనారాయణ అన్నారు. మండలంలోని మేదరమెట్ల యూపీఎస్ పాఠశాలలో నిర్వహించిన ఖిబడిబాటఖి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ప్రాథమిక పాఠశాలలో ప్రీప్రైమరీ తరగతులు ప్రారంభించాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణకు కమిటీ వేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలోని తల్లిదండ్రులు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపిస్తామని, వచ్చే ఏడాది నుండి గ్రామంలోకి ప్రైవేట్ స్కూల్ బస్సులను రానివ్వబోమని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కుమారస్వామి, సర్పంచ్ ధనలక్షి ్మ, హెచ్ఎం శ్రీనివాస్ మరియు విద్యా కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు

## పిల్లల మెదడు వికాసానికి తొలి 6 ఏళ్లు అత్యంత కీలకం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ రజితరంగపూర్‌లో ఘనంగా పోషణ పక్వాడ కార్యక్రమం

**మొగుళ్లపల్లి, ప్రభాత వార్త,ఏప్రిల్ 15:**

శిశువు జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు మెదడు వికాసానికి ఎంతో కీలకమని, ఆ సమయంలో సరైన పోషకాహారం అందించడం తల్లిదండ్రుల బాధ్యతని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత అన్నారు. బుధవారం రంగాపూర్3, 4, 5 అంగన్వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఖిపోషణ పక్వాడఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జాతీయ పోషణ పక్షోత్సవాలు ఏప్రిల్ 9 నుండి 23 వరకు దేశవ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలు, మండల మరియు జిల్లా స్థాయిలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డకు రెండు ఏళ్లు వచ్చే వరకు ఉండే 1000 రోజుల కాలం శిశువు ఆరోగ్యానికి పునాది వంటిదని ఆమె పేర్కొన్నారు. ఈ దశలో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గర్భస్థ శిశువు పెరుగుదల మరియు ప్రసవానంతర సేవలు, ఇమ్యునైజేషన్ (టీకాలు) వంటి అంశాలపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న అనుబంధ పోషకాహారం, పూర్వ ప్రాథమిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి కాలంలో జంక్ ఫుడ్స్, ప్రాసెస్ చేసిన ప్యాకెట్ ఆహార పదార్థాల వల్ల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. కిశోర బాలికలకు చిక్కీ ప్యాకెట్లను పంపిణీ చేస్తూ.. ప్రతిరోజూ ఆహారంలో చిరుధాన్యాలను (మిల్లెట్స్) భాగం చేసుకోవాలని, ఇంట్లో వండిన తాజా ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు మరియు చిన్నారుల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్నగూడూరును శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలి

**-నియోజకవర్గం ఏర్పాటుతో**

**దాశరథికి ఘన నివాళులు**

చిన్నగూడూరు,ఏప్రిల్15,ప్రభాతవార్త:






నియోజకవర్గాలను పునర్విభజించడం, పునర్వ్యవస్థీకరించడం అన్నది అన్ని ప్రజాస్వామ్య దేశంలో సాధారణ విషయమే. ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లబించేందుకు కనీసం పదేళ్లకు ఒకసారి నియోజకవర్గాలను పునర్విభజించవచ్చు. భారతదేశం వంటి అతి పెద్ద ప్రజాస్వామిక దేశంలో మాత్రం ఈ అత్యవసర కార్యక్రమం చోటుచేసుకొని నాలుగు దశాబ్దాలు కావోస్తుంది. భారత దేశానికి, ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థకి మూల స్థంభాల్లాంటివి నియోజకవర్గాలు. వాటిని రూపొందించడం, మధ్య మధ్య వాటిని పునర్వ్యవస్తీకరించడం అనేది అనివార్యమైన కార్యక్రమం. ప్రజలు తమకు లోక్‌సభ, శాసనసభల్లో ప్రాతినిధ్యం వహించడానికి పార్టీ అభ్యర్థులనో స్వతంత్ర అభ్యర్థులనో ఎన్నుకోవడానికి ఆ నియోజక వర్గాలు తోడ్పడుతాయి. ప్రజల సంఖ్య పెరుగుదల, తరుగుదలను బట్టి నియోజక వర్గాలను పునర్విభజించడం, పునర్వ్యవస్థీకరించడం జరుగుతుంటుంది. తదుపరి జనాభా లెక్కల సేకరణ, నియోజకవర్గాల పునర్విభజన 2024ఎన్నికల తర్వాత తప్పకుండా చోటు చేసుకుంటాయని కేంద్ర ప్రభుత్వం గత లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ప్రకటించింది. నిజానికి సుమారు నాలుగు దశాబ్ధాల విరామం తర్వాత లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లుకు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించడానికి సమాయత్తం అవుతుంది. జనాభా గణనీయంగా పెరిగినప్పటికీ అనేక ప్రాంతాల్లో ప్రజలకు సరైన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల సంఖ్య 119నుండి 134 లేదా 153వరకు పెరిగే అవకాశం ఉందని వివిధ నివేదికలు తెలుపుతున్నాయి. జిల్లాల వారీగా కొత్తసీట్లు పెరుగనుండడంతో రాజకీయ ముఖచిత్రం మారనుంది. నూతన పునర్విభజనలో మహిళలకు 33శాతం రిజర్వేషన్లతో అదనపు స్థానాలు దక్కుతాయనే ఆశాభావం వ్యక్తమవుతుంది. ఈ పునర్విభజనలో భాగంగా చిన్నగూడూరును, దాశరథి పేరు మీద శాసనసభ నియోజకవర్గంగా ప్రకటించాలని మండల ప్రజలు మండల పరిధిలో ఉన్న గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు. చిన్నగూడూరు ఇప్పుడున్న డోర్నకల్, తొర్రూరు, మహబూబాబాద్‌కు మధ్యలో ఉండడం వలన అన్ని విధాల సౌకర్యాంగా ఉంటుందని అదేవిధంగా ప్రముఖ కవులు దాశరథి జన్మస్థలం కాబట్టి నియోజకవర్గ ప్రకటనతో దాశరథికి ఘనమైన నివాళులని దీని కోసం స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని నియోజకవర్గ కేంద్రంగా చిన్నగూడూరును ప్రకటించాలని డిమాండ్ వినిపిస్తుంది.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

# టియుఎఫ్ సదస్సును జయప్రదం చేయాలి

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఈ నెల 18న హైద్రాబాద్‌లో నిర్వహించే సభను జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన250గజాల స్థలం, 25వేల పెన్షన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచినా కనీస స్పందన లేదని మండిపడ్డారు. ఉద్యమకారులకు ఇచ్చిన డిమాండ్‌లు అమలు చేసుకోవడం కోసం ఈ నెల 18న ఉదయం 10గంటలకు హైద్రాబాద్‌లోని తార్నాకలో మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగే సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# చదువుతోనే ఉన్నతమైన భవిష్యత్తు

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్15,ప్రభాతవార్త:



చదువుతనే ఉన్నతమైన భవిష్యత్తు సాద్యమవుతుందని రోటరీక్లబ్ జిల్లా గవర్నర్ సోమవరపు వెంకట్రాంప్రసాద్ అన్నారు. బుధవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులకు నిఘంటువులను పంపిణీ చేశారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు వేమిశెట్టి కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చికాగోలో పాల్ హ్యారీస్ నాయకత్వంలో ప్రారంభమైన రోటరీక్లబ్ ప్రపంచమంతా విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్య రంగాల్లో వందలాది నిరుపేద విద్యార్థులకు వసతుల కల్పన, వైద్యసహాయం చేసిన ఘనత రోటరీదే అన్నారు. మహబూబాబాద్ రోటరీక్లబ్ సేవలు వెలకట్టలేని వన్నారు. ఈ కార్యక్రమంలో సందసాని నరేష్, ప్రధానోపాద్యాయులు రాజేష్, మాలే నాగేశ్వరరావు, వద్దుల సురేందర్ రెడ్డి, బిక్కి వెంకటేశ్వర్లు, తొర్నాల నగేష్‌కుమార్, జంగాల విజయ్ కుమార్, శంతన్ రామరాజు, గిరిధర్‌గుప్తా, నాగేందర్, నాగేశ్వర్‌రావు, వెంకటరెడ్డి, మహిపాల్‌రెడ్డి, లక్ష్మినర్సింహరావు, వీరన్న, వెంకన్న, కృష్ణమూర్తి, నర్సింహరావు, సత్యం, రమేష్, శ్రావణ్, సురేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులకు నివేదిక అందజేస్తాం

గార్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త:



మున్నేరు పరివాహాక ప్రాంతంలోని వరిపంటలకు ఒకటి, రెండు నీటి తడులు అవసరం అవుతాయని విషయాన్ని సంబందిత జిల్లా ఇరిగేషన్ ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఇరిగేషన్ అధికారి వంశీ అన్నారు. బుధవారం గార్ల, రాంపురం గ్రామాల్లో వరిపంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం వరిపంట ఈనిక దశ నుండి గింజ గట్టిపడే దశలో ఉందని వరినాట్లు జనవరి మొదటి వారం నుండి మూడవ వారం వరకు జరిగాయని, ప్రస్తుతం పంట కొతకు మరో 15 నుండి 20రోజులు పట్టే అవకాశం ఉందని ఈ దశలో మున్నేరు పరివాహాక ప్రాంతంలో ఒకటి నుండి రెండు నీటి తడులు అవసరం అవుతాయని ఈ విషయమై సంబందిత జిల్లా ఇరిగేషన్ ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తెలిపారు.

# నిస్సహాయకులకు, మహిళలకు చేయూతగా నిలుస్తున్న చేతన ఫౌండేషన్

**-పోలీస్ అధికారుల ప్రశంసలు**

**-లబ్ధిదారుల కళ్లలో ఆనందం**

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:

బయ్యారం మండలం కొత్తపేట పంచాయతీ గంధంపల్లి రైతువేధికలో చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో తుమ్మలపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పేద ప్రజల ఉపాధికి దోహదపడే విధంగా వివిధ ఉపకరణాల పంపిణీని బుధవారం ఉత్సాహంగా నిర్వహించారు. ఉద్యోగ రిత్యా అమెరికాలో స్థిరపడినప్పటికీ స్వగ్రామాన్ని మరువకుండా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవికుమార్ సేవాదృక్పదాన్ని డిఎస్పి ఎన్.తిరుపతిరావు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు 13తోపుడు బండ్లు, మూడు పిండి మిల్లులు, మూడు ఇస్త్రీ పెట్టెలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎల్మాస్ మాగ్నెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ తమ సిఎస్ఆర్ సంస్థ నిధులు అందించగా చేతన ఫౌండేషన్ సభ్యులు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పంపిణీ కార్యక్రమం చేపట్టారు. చేతన ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెనిగళ్ల రవికుమార్ మార్గదర్శకత్వంలో బందుమిత్ర బృందం రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం వారి నిస్వార్ధ సేవకు నిదర్శనమని డిఎస్పి పెర్కొన్నారు.ఈ తరహా మంచి కార్యక్రమాలకు పోలీస్ శాఖ నుండి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య ప్రవీణ్‌కుమార్, సీఐ రవీందర్, ఎస్సై తిరుపతి, ఫౌండేషన్ కెనడా ప్రతినిధి సీతారామారావు, సంస్థ అధ్యక్షుడు వెనిగళ్ల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర రావు, జాయింట్ సెక్రటరీ దొడ్డ సీతారామయ్య, సభ్యులు తాతా గణేష్, నవీన్, రషీద్, తోటకూర అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రహదారి భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

గార్ల,ఏప్రిల్15,ప్రభాతవార్త:




రహదారి భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని విశ్వశాంతి విద్యాలయ కరస్పాండెంట్, సొసైటీ మాజీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డిలు సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలు, ఎస్సై సాయికుమార్ సూచనల మేరకు పిల్లలు రోడ్డుభద్రత దినోత్సవంలో భాగంగా బుధవారం పాఠశాల ప్రిన్సిపల్ పసుపులేటి రమేష్ అధ్యక్షత రహదారి భద్రతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రహదారి భద్రతపై నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహకరించాల్సిన తీరును విద్యార్థులకు అవగాహన కల్పించడమే కాక ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలసి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను కలసిన ఇల్లందు ఎమ్మెల్యే

బయ్యారం,ఏప్రిల్15,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్‌ను వారి కార్యాలయంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో మాట్లాడుతూ గార్ల, బయ్యారం మండలాలకు సంబందించిన అనేక అభివృద్ధి పనులకు, పెండింగ్ పనులకు సంబందించిన అంశాలపై మాట్లాడినట్లు తెలిపారు. రబీలో పండించిన మొక్కజోన్న రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్‌ను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మూల మధుకర్‌రెడ్డి, కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

నరసింహుల పేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త



గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినికల రమేష్ అన్నారు. బుధవారం మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీ శివారు మామోజీ తండాలో నూతన సిసి రోడ్లను సర్పంచ్ రాజేందర్ నాయక్ అధ్యక్షతన పలు అభివృద్ధి పనులను ప్రారంభించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు పరచడంతో పాటు ఒకవైపు సంక్షేమ పథకాలు మరోవైపు అభివృద్ధి నిధులతో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ సహకారంతో మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని రాబోయే ఎన్నికల్లోపు నర్సింహులపేట మండలంలో గ్రామ గ్రామాన వీధి వీధిలాఎలాంటి రోడ్డు సమస్య లేకుండా స్వాసితంగా పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మండల ఎస్టీ సెల్ బిసి మైనార్టీ సెల్ అధ్యక్షులు దసరా నాయక్ మహబూబ్ ఖాన్ గుండ గాని వెంకన్న పొన్నం శ్రీకాంత్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ సమన్వయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ డోర్నకల్ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ గ్రామ పార్టీ అధ్యక్షులు రమేష్ రాజకుమార్ సురేష్ ఏ ఈ సుగుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కష్టం వస్తే అండగా ఉండి ఆదుకుంటా : మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



నరసింహుల పేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గం లోని కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా తాను అండగా ఉండి ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని బాన్ తండ గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బానోత్ రామదాసు తమ్ముడు సక్రు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ నిజకవర్గంలో కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్



# హెల్మెట్ వాడకం పట్ల స్కూల్ విద్యార్థుల చేత అవగాహన ర్యాలీ

## ప్రమాదాలు నివారణకు హెల్మెట్ వాడకం తప్పనిసరి

## ఎంఈఓ రామ్మోహన్ రావు

నరసింహుల పేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త



రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు నివారణలో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా మండల విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పాఠశాల విద్యార్థుల చేత స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి చౌరస్తా వరకు విద్యార్థుల చేత హెల్మెట్ పెట్టుకుని విద్యార్థుల నాటికలు పలు అవగాహన కల్పించి హెల్మెట్ వాడకం పట్ల అవేర్నెస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించాలని హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదానికి దారితీస్తుందని కావున ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని వాహనదారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే శ్రీనివాసరావు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై కీలక సమావేశం

## ఇనుగుర్తిలో 99 రోజుల యాక్షన్ ప్లాన్‌పై అధికారుల కసరత్తు

ఇనుగుర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఖీప్రజా పాలనప్రగతి ప్రణాళికఖీ, 99 రోజుల యాక్షన్ ప్లాన్‌ల అమలు తీరుపై ఇనుగుర్తిలో మండల స్థాయి అధికారుల సమావేశం జరగనుంది. ఈ మేరకు ఎంపీడీవో బందారు పార్థసారథి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈరోజు నిర్వహించనున్న ఈ సమావేశానికి అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యంగా రైతు భరోసా, వివిధ పథకాల లబ్ధిదారుల సంఖ్య, సాధించిన ప్రగతిపై సమీక్షి ఒచనున్నారు. ప్రజాప్రతినిధుల సందేశాలతో పాటు, గ్రామాల్లో ఉన్న సమస్యల గుర్తింపు, పరిష్కార మార్గాలపై చర్చించి కీలక తీర్మానాలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

# పేదల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్

ఇనుగుర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త:



ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) సంజీవనిలా మారుతోందని ఇనుగుర్తి సర్పంచ్ తమ్మడపల్లి కుమార్ పేర్కొన్నారు. మానుకోట ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ సూచనల మేరకు బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ అనారోగ్య కారణాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందిన తమ్మడపల్లి యాకయ్యకు రూ.77,500 మరియు బూర నాని తేజ్ కు రూ.60,000 విలువైన చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఈ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, వార్డు సభ్యులు వేముల శ్రీనివాస్, గుజ్జునూరి శ్రీకాంత్, మాంకాలి సలీం, బీజేపీ మండల అధ్యక్షుడు దుంపల సందీప్, బూర రాఘవరాజు, బూర రజినీకాంత్, మల్లెపాక కిరణ్, కవి శీలం రాజిరెడ్డితో పాటు పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

# టీజీ ఎడ్‌సెట్ -2026 గడవు పొడగింపు

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2026-27 విద్యా సంవత్సరానికి నిర్వహించబడనున్న టీజీ ఎడ్‌సెట్-2026 ద్వారా ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల గడువును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 22వ తేదీవరకు పొడిగించినట్లు కన్వీనర్ ఆచార్య బి.వెంకట్రామరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ను సందర్శించాలని ఆయన ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.

# అన్నిదానాల కంటే రక్తదానం మిన్న

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :



మహనీయులు మహాత్మ జ్యోతిబా పూలేడా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీలో బహుజన విద్యార్థి సంఘం (బి.యస్.ఫ్) హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ ఆధ్వర్యంలో ఫార్మసీ విభాగంలో మహా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ వీసీ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి హాజరై ముందుగా చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణంకోసం కృషి చేసిన మహనీయులు జ్యోతిబా పూలే డా.బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొ.రామచంద్రం ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.కృష్ణవేణి, డా.చిర్ర రాజు , వి.సి ప్రొ.కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొ.రాంచంద్రం సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన 35మంది విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాలు పండ్లు అందించారు. కార్యక్రమంలో ప్రొ.వై.నరసింహారెడ్డి, హాస్పిటల్ ఆర్.ఎమ్.ఓ డాక్టర్ మంజుల, బి.ఎస్.ఎఫ్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక నిలువలపై రెవెన్యూ అధికారులు దాడులు

## నిలువ ఉన్న 16 ట్రిప్పుల ఇసుక స్వాధీనం

నరసింహుల పేట ఏప్రిల్ 15 ప్రభాతవార్త

మండలంలోని వంతడపలలో అక్రమంగా నిలువ ఉన్న ఇసుక రాంపులపై తాసిల్దార్ రమేష్ బాబు ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ శాఖ వారి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అక్రమంగా నిలువ ఉన్న 16 ట్రిప్పుల ఇసుకను స్వాధీనం చేసుకొని గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారానికి అప్పజెప్పడం జరిగిందని ఆర్ఐ అఖిల్ తెలిపారు ఈ దాడుల్లో సిబ్బంది రాధిక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు నియమాలపై అవగాహన ర్యాలీ

**. కేసముద్రం ఏప్రిల్ 15 ప్రభాతవార్త.**

....కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో బుధవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ చిర్రయాకాంతం గౌడ్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో రోడ్డు ప్రమాదాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని, వాటిని నివారించడానికి ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు చిన్న వయస్సు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో వారు బాధ్యతాయుత పౌరులుగా మారడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీటుబెల్ట్ వినియోగం, వేగ పరిమితులు పాటించడం, మద్యం సేవించి




వాహనం నడపకూడదని వంటి ముఖ్యమైన నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని, ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. రోడ్డు మీద నడిచే వారు, వాహనదారులు ఇద్దరూ పరస్పరం జాగ్రత్తగా ఉండాలని, చిన్న నిరక్ష ్యంల్లి కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నియోజకవర్గ సాధన యువజన జేపీసీ

**గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరు మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమించేందుకు యువజన జేపీసీ ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ వేదికకు ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తున్న వాంకుడోత్ కటార్ సింగ్ తెలిపారు. ఈ మేరకు యువజన జేపీసీ ఏర్పాటు గురించి ఈ నెల 18న గూడూరు అంగడి సెంటర్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరులో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడూరు మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతున్నదని, ఈ దిశగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.యువజన జేపీసీ ఏర్పాటు



సమావేశానికి వివిధ కుల, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవేంద్ర చారి, పెసరి శివ, రామన్న నాయక్, సురేష్ నాయక్, ఎండి రహీం, నూకల అశోక్, మండల కుమార్, భాస్కర్ నాయక్ , హరీష్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు

## ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**. కేసముద్రం ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

. కేసముద్రం మున్సిపాలిటీలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కొండేటి విజయ ఆధ్వర్యంలో అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగ విధులు నిర్వహిస్తున్న ఆశ వర్కర్లకు అరకొర వేతనాలు ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనికి తగ్గ పేరుతోషకాలు కాకుండా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం నెలకు రూ.18 వేల రూపాయలు ఇవ్వాలని, పనిభారం తగ్గించాలని, పెండింగ్లో ఉన్న



సమస్యలు పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో దయ్యాల పుష్ప గద్దల కోమల పుష్ప అలువల దేవేంద్ర సునీత జ్యోతి సీనమ్మ నాగమణి స్పందన సువార్త పద్మ సుభద్ర లక్ష్మి శ్రీ తదితరులు పాల్గొన్నారు

## అ సత్యవతి రాథోడ్ ఖబడ్దార్

**అవినీతి కూపంలో ఉండి మంత్రి సీతక్కపై విమర్శలా..**

**కొత్తగూడ ఏప్రిల్ 15 ప్రభాతవార్త:**

ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే తగిన గుణపాఠం చెబుతాంసత్యవతి రాథోడ్ కు!!!మాజీ ఎంపిపి బానోతు విజయ రూప్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ మొబైల్ ఫోన్ల కొనుగోళ్లపై నిరాధారమైన, తప్పుడు ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మూర్ఖులు చేసే ఆరోపణలకు వంత పాడుతూ, అసత్యాలను ప్రచారం చేయడం దుర్మార్గమని ఆమె మండిపడ్డారు.2021లో సత్యవతి రాథోడ్ మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో, ఒక్కో అంగన్‌వాడీ మొబైల్‌ను రూ.9,342 వెచ్చించి కొనుగోలు చేశారు. అత్యంత తక్కువ ప్రమాణాలతో కూడిన ఆ మొబైల్స్ కొనుగోలులో అప్పట్లో మీరు చేసిన అవినీతి ఎం? ఆనాడు జరిగిన అక్రమాలపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా? అని సత్యవతి రాథోడ్‌ను ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా తన సొంత కోడలిని ఖిటీజీ ఫుడ్స్‌ఖి!!!ఆర్థిక విభాగంలో నియమించుకున్నది వాస్తవం కాదా? అలాగే, వికలాంగుల శాఖలో తన దగ్గరి బంధువులకు అడ్డదారిలో ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదని అన్నారు. తన స్వగ్రామంలోనే భూ వివాదాల్లో తలదూర్చి, పేదల భూములను కాజేసి, వాటిలో విలాసవంతమైన నివాసాలు ఏర్పాటు



చేసుకున్న చరిత్ర నీది, బీఆర్ఎస్ నాయకులు అవినీతికి కేరాఫ్ అడ్రస్ అని, అంతులేని అవినీతికి పాల్పడిన వారు నేడు నీతి సూత్రాలు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నిప్పులాంటి వ్యక్తిత్వం ఉన్న మంత్రి సీతక్క పై తప్పుడు కూతలు కూస్తే సహించేది లేదని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మంత్రి సీతక్కపై చేసిన అసత్య ఆరోపణలు వెనక్కి తీసుకోకపోతే సత్యవతి రాథోడ్‌కు త్వరలోనే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వజ్జ సారయ్య, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, మాజీ ఎంపీపీ బానోతు విజయ రూప్సింగ్, మాజీ జెడ్పిటిసి పులుసం పుష్పలత, అధికార ప్రతినిధి ఇర్ప రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, ఆదర్శ రైతు మండల అభ్యర్థులు గుమ్మడి సమ్మయ్య, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ఈరియా నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ సిరిగిరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ధర్మసాగర్, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త):**

ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంటే సాంబరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆయన చిన్ననాటి స్నేహితులు మానవతా దృక్పథంతో ముందుకొచ్చి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.2002-2003 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన స్నేహితులు కలిసి రూ.67,000, సాంబరాజ్‌తో కలిసి పనిచేసిన దేవాదుల పంప్ హౌస్ మిత్రులు రూ.34,000, చిన్ననాటి మిత్రుడు మేకల కుమార్ (ఎస్ఐ) రూ.10,000, యాదవ సంఘం పెద్దలు రూ.18,000 అందజేశారు. మొత్తం రూ.1,29,000ను సాంబరాజ్ కుమార్తె పేరుపై ఫిక్స్డ్ డిపాజిట్‌గా జమ చేసి,బాండ్ పత్రాలను బుధవారం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో శాతవేణి రాజ్‌కుమార్, పుట్ట రాజనీకాంత్,మేకల బిక్షపతి,ఎండి.హఫీజ్, కె. గురుమూర్తి, పి. ప్రశాంత్,పి.రవీందర్,పోసు నాగరాజు,బొడ్డు భరత్, పి. చిరంజీవి, పోలుమారి ప్రపుల్లకుమార్,పోసు రవి,అనిల్, కళ్లేపు రాజు,శేషాల రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వం మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**గంగారం ఏప్రిల్ 15,ప్రభాతవార్త**



..గంగారం..మండలం లో యాసంగి మొక్కజొన్న పంట పూర్తయిన నేటికీ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఇర్ప సూరయ్య ఆరోపించారు, ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో దళారులు వారికి నచ్చిన ధరలతో గిరిజన, గిరిజనేతర రైతులను మోసం చేస్తున్నారని దళారులను అడ్డుకట్ట వేయాలంటే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్కెట్ఫడ్ అధికారులు వెంటనే స్పందించి మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల నుండి మక్కలు కోనుగోలు చేసి ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని అన్నారు

## నియోజకవర్గ సాధన యువజన జేపీసీ

**జ గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త జ**

పునర్విభజనలో భాగంగా గూడూరు మండలాన్ని అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఉద్యమించేందుకు యువజన జేపీసీ ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆ వేదికకు ముఖ్య సలహాదారుగా వ్యవహరిస్తున్న వాంకుడోత్ కటార్ సింగ్ తెలిపారు. ఈ మేరకు యువజన జేపీసీ ఏర్పాటు గురించి ఈ నెల 18న గూడూరు అంగడి సెంటర్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గూడూరులో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గూడూరు మండలాన్ని నియోజకవర్గంగా ప్రకటించాలని ప్రజల డిమాండ్ పెరుగుతున్నదని, ఈ దిశగా పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధమవుతున్నారని తెలిపారు.యువజన జేపీసీ ఏర్పాటు సమావేశానికి వివిధ కుల, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో దేవేంద్ర చారి, పెసరి శివ, రామన్న నాయక్, సురేష్ నాయక్, ఎండి రహీం, నూకల అశోక్, మండల కుమార్, భాస్కర్ నాయక్ , హరీష్, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

## నేడు ప్రజాపాలన మండల సభ

**గంగారం ఏప్రిల్ 15,ప్రభాతవార్త**

గంగారం మండల కేంద్రంలో మండల స్థాయి ప్రజా పాలనా సభ ఈ నెల 16 నా గురువారం రైతు వేదికలో నిర్వహించబడు నాని ఎంపిడిఓ మురళి కృష్ణ ఒక్క ప్రకటనాలో తెలిపారు ఈ సభలో అభివృద్ధి అవసరాలను గ్రామస్తాయి సమస్యల పరిస్కారంల పై సమావేశం జరుగుతుందని మండలం లో ప్రజాప్రతినిధులు అధికారులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు

## పాఠశాలకు బీరువా బహుకరణ

**గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**



వార్షిక పరీక్షల అనంతరం పాఠశాలను వీడి వెళుతున్న పదవ తరగతి విద్యార్థులు పాఠశాలతో తమకున్న అనుబంధానికి గుర్తుగా బీరువాను బహుకరించిన సంఘటన మండలంలోని తీగల వేణి ఉన్నత పాఠశాలలో జరిగింది. తీగలవేణి ఉన్నత పాఠశాలలో చదువుతూ ఎస్ఎస్సి వార్షిక పరీక్షలు పూర్తిచేసుకుని పాఠశాలను వీడి వెళుతున్న విద్యార్థులకు బుధవారం అదే పాఠశాలకు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ ఎస్ సి విద్యార్థులు ఖరీదు చేసిన కొత్త బీరువాను తమ కానుకగా పాఠశాల హెచ్ఎం ఫరూఖ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ దారవత్ రాజు, ఉపాధ్యాయులు ధర్మ, సాంబయ్య, పురుషోత్తం, నాగరత్న, సంపత్, రాంప్రసాద్, రవి, రఫీ, లక్ష ్మయ్య, రాణి, మహేందర్, ప్రభాకర్, సరస్వతి పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కర పనులు పరిశీలన

**నెలాఖరులోగా పూర్తి**

**చేయాలి కలెక్టర్ రాహుల్ శర్మ**

**మహాదేవపూర్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి పుష్కర ఘాట్ వద్ద పుష్కరాల పనులను ఏప్రిల్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు ఆదేశించారు. బుధవారం కాళేశ్వరంలో ఆయన స్టోన్ క్లాడింగ్, పార్కింగ్





ట్రైల్స్, మ్యూజియం నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల ప్రగతిని సమీక్షి స్తూ, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూనే వేగాన్ని పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సరస్వతి పుష్కరాల దృష్ట్యా అన్ని ఏర్పాట్లు సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మ్యూజియం నిర్మాణ పనుల్లో ఆలస్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్కింగ్ సదుపాయాలు ఘాట్ పరిసరాల్లో మౌలిక వసతులు మెరుగుపరిచే పనులను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పనులను గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. స్థలం పరిశీలన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడిగడ్డ పర్యటన నేపథ్యంలో ఈనెల 20న బహిరంగ సభ ఏర్పాట్ల కొరకు కన్నెపల్లి వద్ద సభకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతిరావు, ఆర్ అండ్ బి ఈ ఈ రమేష్, కాటారం డిఎస్పీ సూర్య నారాయణ, తహసీల్దార్, సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ రవీంద్ర నాథ్, దేవస్థానం ఈఓ మహేష్, సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో నీటిఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



వేసవి దృష్ట్యా త్రాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం నేపథ్యంలో జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడంలో యాక్షన్ప్లాన్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ, ఇంట్ర, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, గ్రామ పంచాయతీ, జిల్లా ప్రజా పరిషత్, మున్సిపల్ తదితర ఇంజనీరింగ్ విభాగం త్రాగునీటి సరఫరాలో సమన్వయంతో కలిసి పనిచేయాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేక శ్రద్ధ వహించాలని గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సిద్ధంగా ఉండాలని అవసరమైతే వాటర్ ట్యాంకుల ద్వారా నీటిని సరఫరా చేయాలని సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపల్ పరిధిలలో ఏవైనా త్రాగునీటి సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకరావాలని ప్రజలకు అసౌకర్యం కలిగించినా, విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సంబంధిత సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా జిల్లాలో వివిధ విభాగాలు, ట్రైబల్ వెల్ఫేర్, ఎస్సీ, బిసి, అంగన్వాడి, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్ విభాగం, మున్సిపల్ తదితర డిపార్ట్మెంట్లో పనిచేస్తున్న ఎన్ఎంఆర్ సిబ్బందికి ప్రభుత్వ జిఓ, రూల్స్, సూచనల మేరకు వేతనాలు అందించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లెనిన్వత్సల్టొప్పో, సీఈవో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, మిషన్ భగీరథ ఇంజనీర్ సురేందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఈఈలు, ఆయా శాఖల అధికారులు శ్రీనివాసరావు, శ్రీనివాస్, దేశిరాంనాయక్, లేబర్ అధికారి, ఉపాధి కల్పన అధికారి రజిత తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ను తప్పక వాడాలి

**-భారీ అవగాహన ర్యాలీ**

**-జిల్లా ఎస్పీ శబరీష్**

**మహబూబాబాద్ టౌన్, ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లాలోని ద్విచక్ర వాహనదారులందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడుపాలని జిల్లా ఎస్పీ శబరీష్ తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం నుండి రైల్వేస్టేషన్ మీదుగా బస్టాండ్ నుండి తహశీల్దారు కార్యాలయం వరకు ఎస్పీ చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ హెల్మెట్పై హెల్మెట్ ధరించి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ, డిఎస్పీలు, రవాణాశాఖ, విద్యాశాఖ, పోలీస్ సిబ్బంది వారివారి పిల్లలు హెల్మెట్ ధరించి బైక్ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ హెల్మెట్ రహిత జిల్లాకు మహబూబాబాద్ను తీర్చిదిద్దే క్రమంలో భాగంగా జిల్లా అంతటా హెల్మెట్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హెల్మెట్ ధరించడంతో కలిగే ఉపయోగాలను వివరించారు. హెల్మెట్ ధరించకుండా ప్రయాణాలు చేసే సమయంలో జరిగే అనర్థాలను తెలిపారు. వాహనదారునికి హెల్మెట్ రక్షణ కవచంగా ఉంటుందని ప్రమాదాల బారి నుండి తమను తాము రక్షించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# హౌసింగ్బోర్డ్ కాలనీలో రేషన్షాప్ మంజూరు చేయాలి

**మహబూబాబాద్ రూరల్,ఏప్రిల్15,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని హౌసింగ్బోర్డు కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన రేషన్షాప్ను మంజూరు చేయాలని టిపిసిసి ఎస్టీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్నాయక్ కోరారు. బుధవారం కలెక్టరేట్ ఇన్వార్డులో సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని 17, 18వవార్డులలో నున్న నారాయణనగర్, జ్యోతిబసునగర్, కేటీఆర్ కాలనీ, జగ్జీవన్రాం కాలనీ, లక్ష్మగనగర్తండా, భవానిశంకర్ తండా, రామన్నపేట, వైఎస్ఆర్కాలనీ, రాజీవ్నగర్కాలనీ, హౌసింగ్బోర్డు కాలనీతో కలిసి సుమారు 12కాలనీల్లో 4వేల జనాభా ఉన్నారని 1500రేషన్ కార్డులు ఉన్నాయని ఇక్కడ రేషన్షాప్ లేకపోవడంతో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ తీసుకోవాలంటే ఒకరోజు మొత్తం పని మానేయాల్సి వస్తుందని, ఎటు చూసిన రెండు కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుందని అన్నారు. తక్షణమే హౌసింగ్బోర్డులో రేషన్షాప్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఓబిసి సెల్ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, ఎస్టీసెల్ చైర్మన్ శంకర్నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్ర రమేష్, రంజిత్, శివ, మైనార్టీ నాయకులు యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్షితంగా వెళ్లండి ప్రమాద బారిన పడకండి

**తెలంగాణ ప్రభుత్వ నినాదం**

**గీసుగొండ ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన "ఆలస్యమైనా పర్వాలేదు సురక్షి తంగా వెళ్ళండి సురక్షి తంగా చేరండి" అనే నినాద కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి గీసుకొండ మండలంలోని అన్ని విభాగాల అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని మండల ప్రజలకు, వాహనదారులకు, యువతకు విజ్ఞతతో కూడిన అవగాహనను కలిగించారు. రోడ్డు భద్రత అందరి బాధ్యత అనే నినాదాన్ని విజయవంతం చేయడం కోసం మండలఅధికారులు సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు రోడ్డు ప్రమాదాల గురించి తగిన సూచనలు చేశారు. రోజురోజుకు రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుందని దానికి ఎవరికి వారే కారణమని వ్యక్తుల యొక్క తొందరపాటుతనం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన లేకపోవడం ముఖ్య కారణమని అన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రాణాలనుకాపాడడమే ఈ కార్యక్రమంఖ ప్రధాన లక్ష్యంఖ ప్రతి వ్యక్తి సురక్షి తంగా తన గమ్యస్థానానికి చేరుకోవడం. నిర్లక్ష్యం, అతివేగం వల్ల ప్రమాదాలు పెరుగు తున్నాయి. ప్రతి సంవత్సరం అనేక ప్రాణ నష్టాలు జరుగుతున్నాయి. అని అధికారులు వాపోయారు. వాహనదారులకు అవగాహన అయ్యేవిధంగా సూచనలు చేసి పాటించని వారిపై కఠిన చర్యలు అమలు చేయడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చు అన్నారు. సురక్షిత డ్రైవింగ్ అలవాట్లు పెంపొందించడం, ప్రమాదాలు, మరణాలను తగ్గించడం ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం. ఈ కార్యక్రమాలు అన్ని యువతకు అవగాహన అయ్యేవిధంగా చెప్పాలన్నారు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం, హెల్మెట్ / సీట్ బెల్ట్ వాడకపోవడం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన, మైనర్లు డ్రైవింగ్ చేయడాన్ని నియంత్రించడం వల్ల ప్రమాదాలు తగ్గే అవకాశం ఉంది అన్నారు. కార్యక్రమం లో భాగంగా అధికారులురోడ్డు భద్రత అందరి బాధ్యత ఇది ప్రాణాలను కాపాడే ఉద్యమం. సందేశం లో భాగంగాఆలస్యమైనా పర్వాలేదు - సురక్షి తంగా వెళ్లండి, సురక్షి తంగా చేరండి. అనే నినాదాన్ని విజయవంతం చేశారు

## డాక్యుమెంటేషన్ వర్తమాన సమాజానికి మార్గదర్శి



**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పిఆర్ఓ కార్యాలయం ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి సంబంధించిన పత్రికా, మీడియా క్లిప్పింగ్స్ వార్షిక నివేదికను విడుదల చేశారు. ఈ నివేదికను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, ఓఎస్డి ఆచార్య వెంకట్రాంరెడ్డి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి మాట్లాడుతూ మాన్యువల్ డాక్యుమెంటేషన్ ప్రస్తుత సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ కాలంలో కూడా పత్రాల రూపంలో సమాచారాన్ని భద్రపరచడం అవసరం తగ్గలేదని స్పష్టం చేశారు. భవిష్యత్ తరాలకు సరైన ఆధారాలు అందించడంలో డాక్యుమెంటేషన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ ఆర్ట్స్ కళాశాల పౌరసంబంధాల విభాగం చేపట్టిన ఈ కార్యక్రమం విశేష ప్రాశస్త్యాన్ని సంతరించుకుందని తెలిపారు. వివిధ సందర్భాల్లో పత్రికలు, మీడియా ద్వారా వెలువడిన వార్తలను ఒకేచోట సమగ్రంగా సమీకరించడం విద్యాసంస్థకు గౌరవాన్ని తీసుకువస్తుందన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి మాట్లాడుతూ ప్రతీవిద్యా సంవత్సరంలో కళాశాల కార్యకలాపాలు, విజయాలు, సంఘటనలు పత్రికలు, ఇతర మాధ్యమాలలో ప్రచురితమవుతాయని పేర్కొన్నారు. వాటిని గ్రంథరూపంలో సమీకరించడం ద్వారాసంస్థ చరిత్రను భద్రపరచడం సాధ్యమవుతుందని వివరించారు. ఈదిశగా పబ్లిక్ రిలేషన్స్ విభాగం చేసిన కృషి ప్రశంసనీయమని తెలిపారు. కేయూ మాజీ ఈసీ సభ్యులు ఆచార్య బత్తిని చంద్రమౌళి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహ్మాన్, ఆర్ట్స్ కళాశాల పౌరసంబంధాల అధికారి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి, అధ్యాపకులు కేయూ పీఆర్ఓ డాక్టర్ పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లనే ఇబ్బంది పడుతున్న రైతులు



**నల్లబెల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనం వల్లనే రైతులు ఇబ్బంది పడుతున్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్‌గౌడ్ అన్నారు. బుధవారం బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ముందస్తు ప్రణాళిక లేకపోవడమే ఇందుకు కారణమని వెంటనే నంచులు తెప్పించి కొనుగోలు చెయ్యాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి చేయాల్సిన మక్కలు కొనుగోలు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వక అలసత్వం చేస్తుందని, కొనుగోలు కేంద్రాలకు మక్కలు తీసుకొచ్చి రోజులు పైన గడుస్తున్నా ఇంతవరకు కాంటాలు కావడంలేదని, రైతులను ఇబ్బంది పెట్టి ఆఖరికి మక్కలను దళారులకు అగ్గువ రేటుకు అమ్ముకునేటట్టుగా రైతులను పొమ్మనలేక పొగపెడుతున్నార న్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, అధికార యంత్రాంగం మేలుకొని, రైతులకు నష్టం వాటిల్లకుండా, వారికి ఇబ్బంది కలగనివ్వకుండా మక్కల కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తిని కుమారస్వామి, గుగ్రపు నరేష్, మండల నాయకులు వల్లే పర్వాతలు, ములుక రాజేష్, కక్కెర్ల సమయ్య, తిమ్మాపురం శివ, భూమా నరేష్, బల్ల రాజు, బోళ్ల రాజశేఖర్, శంకరయ్య పాల్గొన్నారు.

# పరికి రత్నంను సన్మానించిన దళిత విద్యావంతుల వేదిక



**నల్లబెల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథాలయం ఆవరణంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో దళితరత్న అవార్డు గ్రహీత పరికి రత్నంకు దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటిఎఫ్ మండల అధ్యక్షులు కందుల గోవర్ధన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న అవార్డు గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ కనకరాజు ఇటుక రాజ్ కుమార్ అన్న చేతుల మీదుగా అవార్డు స్వీకరించిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కందుల గోవర్ధన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం సామాజిక ఉద్యమాలలో కార్యక్రమాలలో ఎంతో మందికి చేయూతనిస్తూ గత 30 సంవత్సరాల నుండి వివిధ రూపాల్లో సమాజానికి విశిష్ట సేవలు అందిస్తూ పేదవారికి సహాయం చేయాలని దూడ సంకల్పం అచంచల విశ్వాసం తోటి వారికి తోడ్పాటు అందించే గుణం కలిగినటువంటి సామాజిక చైతన్య దీపిక పరికి రత్నమని వారి సేవలను కొనియాడుతూ ఎటువంటి మహాత్రమైనటువంటి మహోన్నతమైనటువంటి అవార్డులు రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని సాధించి మండలానికి ఉన్న ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తనకంటూ సమాజంలో ఒక ప్రత్యేకమైనటువంటి గుర్తింపును సాధించాలని దీనికి రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న అవార్డును అందజేయడం అర్శించదగ్గ విషయమని ఉన్నత విద్యలు అభ్యసించినటువంటి సామాజిక సేవ దృక్పథం కలిగినటువంటి సమాజ సేవకులు నిత్యం సమాజానికి సేవలు అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య, వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు పులి రమేష్ గౌడ్, ముచ్చింపుల ఉపసర్పంచ్ బొట్ల దయాకర్ మాదిగ, రాజశేఖర్, నల్లబెల్లి జిపిఓ సిహెచ్ ఆరోగ్యం తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటను పరిశీలించిన మార్కెట్ చైర్మన్



**నల్లబెల్లి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండలంలోని మూడుచెక్కపల్లి గ్రామంలో విద్యుద్ఘాతంతో నష్టపోయిన పంటను మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వ్యవసాయ అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అధైర్య పడవద్దని నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏడిఏ దామోదర్ రెడ్డి, ఎమ్మార్వో కృష్ణ, నల్లబెల్లి వ్యవసాయ అధికారి రజిత, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిట్యాల తిరుపతి రెడ్డి, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్, నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, జిల్లా కాంగ్రెస్ సభ్యులు జిల్లా మునీందర్, మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌసింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల ఉపేందర్ రెడ్డి, నల్లగొండ సుధాకర్, వేముల సంపత్ రెడ్డి, వెంగళ దాస్ రమేష్, జంగిలి మోహన్, పోగుల కుమారస్వామి, వైనాల పవన్, రఫీద్ నాయక్, సర్పంచ్ భూక్య భాస్కర్, రమణ, మూడు చెక్కలపల్లి గ్రామ అధ్యక్షులు రమేష్, నాయక్ వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రమేష్ దుర్మరణం

**తల్లాడ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నర్సింహారావుపేట వద్ద బుధవారం తెల్లవారుఝామున ఆర్టిసి బస్సు ఢీకున్న సంఘటనలో మండల సిపిఐ కార్యదర్శి ఒర్సు రమేష్ అక్కడికక్కడే మృతిచెందారు. రమేష్ సిపిఐ కార్యదర్శితో పాటు ఎలక్ట్రీషియన్‌తో పాటు మామిడి తోటల వ్యాపారం చేస్తుంటారు. నర్సింహారావుపేట రోడ్డు ప్రక్కన ఉన్న కుక్కను తాడుతో విప్పుతుండగా వేగంగా వచ్చిన మణుగూరు డిపో ఆర్టిసి బస్సు రమేష్‌ను ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఎంతో సౌమ్యుడిగా ఉండే రమేష్ సిపిఐ పార్టీలో చురుకైన నాయకుడిగా పనిచేస్తుండటంతో ఇటీవలే ఆ పార్టీ మండల కార్యదర్శిగా అధిష్ఠానం ఎంపిక చేసింది.

**తల్లాడలో విషాదం....**

**సిపిఐ జిల్లా కార్యదర్శి నివాళులు...**

ఒర్సు రమేష్ మరణ వార్త తెలియగానే సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, శింగు నర్సింహారావు, నిమ్మటూరి వెంకటేశ్వర్లుతో పాటు ఆ పార్టీ అధినాయకులు రమేష్ ఇంటికి వెళ్ళి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమానికి ముందు ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతిమయాత్రలో బైక్ ర్యాలీ నిర్వహించి జోహార్లర్పించారు.

**తల్లాడ సర్పంచ్ నివాళులు...**

రమేష్ మరణ వార్త తెలియగానే తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు, రాయల తిరుమలయ్య, రావుల గోపి గౌడ్ తదితరులు పార్థీవదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి



**దుగ్గొండి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

సమాజంలో బాల్య వివాహాలను అరికట్టాలని సీసీ శారద, సఖి సెంటర్ కేస్ వర్కర్ తిరుమల అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో బుధవారం మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వరంగల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు, దివ్యాంగులు, వయోవృద్దులకు సఖి సెంటర్ సేవలందిస్తుందన్నారు. వయసు నిండని బాలికలకు పెళ్ళిల్లు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారన్నారు. మహిళా భద్రత, రక్షణ కోసం సఖి సెంటర్‌ను నడిపిస్తుందన్నారు. ఆపదలో ఉన్న బాలలు 1098 ఫోన్ కాల్ చేయాలన్నారు. పలు అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వీవోఏ సంధ్యారాణి, మహిళలు పాల్గొన్నారు.

# గీతాంజలి పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహనా సదస్సు



**నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

నిత్యం మనలను కలవర పెట్టే వార్తలలో ముందు నిలిచే రోడ్డు ప్రమాదాలు వాటిని నివారించేందుకు ప్రజలలో అవగాహన కల్పించాలని సంకల్పంతో గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొర్ర సారయ్య పాల్గొని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యేటువంటి హెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం, ఓవర్ స్పీడ్ ఓవర్ లోడ్ ఇలా అనేక కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని మనం నియంత్రించ గలిగే ఏకైక మార్గం ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం అని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ విద్యార్థులతో కలిసి పాఖాల రోడ్డు కూడలి వద్దకు రోడ్డు భద్రత నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ప్రజల్లో అవగాహన కల్పించారు. అక్కడ మాట్లాడిన ప్రిన్సిపాల్ విద్యార్థులకు మీ తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలని తెలిపారు.

# అవమానించడంతో వృద్ధుడి ఆత్మహత్య

**దమ్మపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

నలుగురిలో జరిగిన అవమానాన్ని భరించలేక, మనస్తాపంతో ఓ వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన దమ్మపేట మండలపరిధిలోని లచ్చాపురంలో బుధవారం జరిగింది .ఈ సంఘటనకు సంబంధించి దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం లచ్చాపురం గ్రామానికి చెందిన పొలిమేర వెంకటేశ్వరరావు (60) వ్యవసాయ కూలీగా జీవనం సాగిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన తిరువీధుల జేమ్స్, గద్దల వెంకటరమణ కలిసి వెంకటేశ్వరరావు నివాసంలోకి వెళ్లి ఇంట్లో ఉన్న వెంకటేశ్వరరావు కాలర్ పట్టుకుని ఈడ్చుకుంటూ వీధిలోకి తీసుకువచ్చి గ్రామస్తులందరూ చూస్తుండగానే ఆయనపై విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా, ఒంటిపై ఉన్న దుస్తులను తొలగించి అత్యంత అమానుషంగా ప్రవర్తించారు. విచక్షణా రహితంగా నిందితులు చేసిన అరాచకంతో వెంకటేశ్వరరావు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. నలుగురి ముందు జరిగిన ఈ అవమానాన్ని తట్టుకోలేక, జీవితంపై విరక్తి చెంది తన ఇంటి వెనుక ఉన్న రేకుల షెడ్డులో ఇనుప రాడ్డుకు తాడుతో ఉరేసుకొని మృతి చెందాడు . మృతుని కుమారుడు పొలిమేర తేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దమ్మపేట ఎస్సై సాయి కిషోర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు .

## ఆర్టీసీ బస్టాండ్ వద్ద అండర్ పాస్ నిర్మించాలి

**చౌటుప్పల్, ఏప్రిల్ 15 ప్రభాతవా**

చౌటుప్పల్ డివిజన్ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా ప్రయాణికులు, ప్రజల సౌకర్యార్థం అండర్ పాస్ నిర్మించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అధ్యక్షురాలు కడారి కల్పనా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ప్రదర్శనగా వెళ్లి చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ ఒక వర్గానికి చెందిన అక్రమ దర్గాకు పరిహారం కూడా తీసుకున్నప్పటికీ దాన్ని కూల్చివేయకుండా కాపాడడం కోసం పాత కొలతల ప్రకారం కాకుండా ఫ్లైఓర్ బ్రిడ్జి నిర్మాణంలో మార్పు చేస్తున్నారని వారు ఆరోపించారు. ఒక వర్గం మెప్పుకోసం రాజకీయ కోణంలో ఆలోచించి ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం కొలతలలో మార్పులు చేయడం వల్ల నియోజకవర్గం కేంద్రం కానున్న చౌటుప్పల్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద అండర్ పాస్ లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిందని, రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సర్వీస్ రోడ్ లో ఉన్న అక్రమ దర్గా ను తొలగించి పాత కొలతల ప్రకారమే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, లేదంటే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు. మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ గొని శంకర్, శాగ చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఊడుగు వెంకటేశం, 2వ వార్డ్ కౌన్సిలర్ పోలపల్లి లక్షి ్మముత్తయ్య, 6వ వార్డు కౌన్సిలర్ ఆలే శ్రీలత చిరంజీవి, 18వ వార్డు కౌన్సిలర్ బుడ్డా సురేష్, దిండు భాస్కర్ సీనియర్ నాయకులు అమృతం దశరథ, గుర్రం రవీందర్, గుండెబోయిన వేణు, బత్తుల జనార్ధన్, ఊదరి రంగయ్య, వరగంటి భాను, గోశిక పురుషోత్తం, పబ్బతి శేఖర్, ఉష్కాగుల నాగరాజు, కానుగు కొండల్, జి వెంకట్ రెడ్డి, బి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూర్ ఎం రైట్ అప్ నేడు మండల పరిషత్తు జనరల్ బాడీ సమావేశం

**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 15 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ ఎం మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే రాము లు నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 99 రోజుల కార్యాచరణలో ప్రగతి ప్రణాళిక చర్చ జరుగుతుందని మిగతా నివేదికల పైన వివిధ శాఖ అధికారులు పాల్గొంటారని సర్పంచులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి



**అడ్డగూడూరు, ఏప్రిల్ 15 (ప్రభాత వార్త):**

మండలంలోని బొడ్డుగూడెం గ్రామంలో విద్యుదాఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహిళ రైతు బుషిపాక శంకరమ్మ గేదె మేత కోసం గ్రామ శివారులోకి వెళ్లింది. ఈ సందర్భంగా మేత మేస్తూ ట్రాన్స్ఫార్మర్‌కు సంబంధించిన ఎర్త్ వైర్‌కు తగిలి విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. మృతిచెందిన గేదె విలువ సుమారు రూ.80 వేల వరకు ఉంటుందని బాధిత రైతు తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని పేర్కొంటూ, ప్రభుత్వం పరిహారం అందించాలని ఆమె కోరారు

## నేడు మండల పరిషత్తు జనరల్ బాడీ సమావేశం

**ఆత్మకూర్ ఎం, ఏప్రిల్ 15, (ప్రభాతవార్త):**

ఆత్మకూర్ ఎం మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశం ఈనెల 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జే రాములు నాయక్ పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 99 రోజుల కార్యాచరణలో ప్రగతి ప్రణాళిక చర్చ జరుగుతుందని మిగతా నివేదికల పైన వివిధ శాఖ అధికారులు పాల్గొంటారని సర్పంచులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన

**అడ్డగూడూరు, ఏప్రిల్ 15 (ప్రభాతవార్త**

):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్, రవాణా శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ రెడ్డి, పోలీస్ సిబ్బంది గోవిందాపురం విన్సెంట్ పల్లోట్టి పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి స్థానికులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా కంచనపల్లి కస్తూర్బా బాలికల పాఠశాలలో విద్యార్థుల ద్వారా వారి తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగించడం, ట్రాఫిక్ నియమాలను పాటించడం వంటి విషయాలపై అవగాహన కలిగించేందుకు లేఖరచన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని, చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారిస్తాయని ఆయన సూచించారు

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**



బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని పల్లివాడ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి, గ్రామ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్ లు పిలుపునిచ్చారు. ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామంలో గడప గడపకు ప్రభుత్వ పాఠశాల అనే కార్యక్రమాన్ని వారు చేపట్టారు. మన ఊరు మనబడి అనే నినాదంతో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల పనితీరును, ప్రభుత్వం విద్యార్థులకు అందించే సదుపాయాలను తల్లిదండ్రులకు వివరించారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యను బోధించడమే కాకుండా ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాల యూనిఫామ్ లను అందిస్తూ, పాఠ్యపుస్తకాలను,నోటు పుస్తకాలను అలాగే మెరుగైన పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు దాతలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాశీరాం, రఘురాం రెడ్డి, కృష్ణయ్య, నిర్మలాదేవి, జయశ్రీ లలిత, మధుబాబు విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

## ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**గుండాల, ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

:మండలంలోని రైతులకు ఊరట కలిగించేలా ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఘనంగా ప్రారంభించారు. కొమ్మాయిపల్లి, వెల్మజాల, సీతారాంపురం, వంగాల, పెద్దపడిశాల, బండకొత్తపల్లి, గంగాపురం, నూనెగూడెం గ్రామాల్లో కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతులు మధ్యవర్తులు లేకుండా నేరుగా కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మండల, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుకూరు రేణుక మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు తాండ్రా నారాయణ స్వామి, కురిమిళ్ల కవిత శ్రీనివాస్, కాళీ పద్మ వెంకన్న, చిప్పలపల్లి యాదమ్మ నర్సింహ, రణమాల అనిత శ్రీనివాస్ రెడ్డి, గద్వాల ఉపేందర్, కాళీ మంజుల ఆంజనేయులు, మద్దెపురం కొండమ్మ పరుష రాములు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల సమాఖ్య కార్యదర్శి, కోశాధికారులు రేణుక, మోనిక, గ్రామ సంఘాల అధ్యక్షులు సంతోష, రేవతి, ఆగమ్మ, ఝూనిభేగం, విశాలక్షి ్మ, సోమలక్షి ్మ, వీఓఏలు పారిజాత, కళమ్మ, హైమావతి, రమాదేవి, సువర్ణ, సలీమా, శివరాణి, సీసీలు బాలునారాయణ, వెంకటేశ్వర్లు, ఏపీఎం పల్లెర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కేంద్రాల ప్రారంభంతో రైతులు తమ ధాన్యాన్ని సమీపంలోనే విక్రయించుకునే సౌకర్యం కలగడంతో ఆనందం వ్యక్తం చేశారు. అధికారులు కొనుగోళ్లు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.



## అయ్యప్ప స్వామి అనుగ్రహంతో ప్రపంచంలో శాంతి నెలకొనాలి



**చౌటుప్పల్ ఏప్రిల్ 15 ప్రభాతవార్త**

చౌటుప్పల్ లోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో బుధవారం బొబ్బిళ్ళ మురళి గురు స్వామి చే విషు పూజ సందర్భంగా దేవాలయం మూలవిరాట్లకు పంచామృతాభిషేకంలు, మహా పడిపూజ నిర్వహించినారు. ఈ సందర్భంగా దేవాలయం అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గుప్త గురుస్వామి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో నూతన సంవత్సర ప్రారంభోత్సవం సందర్భంగా శబరిమల అయ్యప్ప దేవాలయంలో స్వామి వారికి లోక కళ్యాణం కోసం హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి అనుగ్రహం సర్వలోకాలపై ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండి రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. అమెరికా, ఇరాన్ దేశాల యుద్ధాల వల్ల ప్రపంచ దేశాలు భయాందోళన చెందుతున్నాయని, ఇలా జరిగితే మూడో ప్రపంచ యుద్ధం రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఈ యుద్ధాలు హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామి దయవల్ల ఆగాలని, ప్రపంచంలో శాంతి నెలకొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి, ఆలే శ్రీలత చిరంజీవి, గురు స్వాములు చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అంతటి రాము, గుత్తికొండ సుధీర్, పెద్దగోని రమేష్, కామిశెట్టి చంద్రశేఖర్, కంచరకుంట్ల వెంకట్ రెడ్డి, తోర్పునూరి నరసింహ, ఉష్కాగుల నాగరాజు, బొడ్డు రాజేందర్ రెడ్డి, గుర్రం వెంకటేశం, కాసుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా రాళ్లను తరలిస్తున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు



**పెద్దవూర ఏప్రిల్ 15 ప్రభాత వార్త**

మండల పరిధిలోని పొట్టి చర్మ సమీపంలో ఎన్ఎస్పి కాల్వ పక్కనుండి అక్రమంగా తరలిస్తున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. 15 వ తేదీన ఉదయం అందాజ 07.30 గంటల సమయంలో పెద్దవూర మండలంలోని బెట్టెల్ తండా కి చెందిన రమావత్ రాజశేఖర్, ఆంగోతు శివ, మునావత్ కృష్ణ, రమావత్ తుల్ఛ్యా అను నలుగురు కలిసి తమ తమ ట్రాక్టర్లతో నాగార్జునసాగర్ పొట్టిచెల్మ సమీపంలో ఎన్ ఎస్ పి కాలువ పక్కనుండి అక్రమంగా రాళ్లను తరలిస్తూ ఉండగా, సమాచారం తెలుసుకున్న పెద్దవూర ఎస్ఐ, వారి సిబ్బంది అక్కడికి వెళ్లి సదరు నలుగురు వ్యక్తులు అక్రమంగా రాళ్ళను తరలిస్తున్నటువంటి నాలుగు ట్రాక్టర్లను పట్టుబడి చేసి వాటిని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి ట్రాక్టర్లను సీజ్ చేశామని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు

## మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల

**మోత్కూర్ ఏప్రిల్ ప్రభాతవార్త**

మోత్కూర్ మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు మున్సిపల్ కమిషనర్ కే సతీష్ కుమార్ తెలిపారు. బుధవారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎన్నికకు దరఖాస్తు చేసుకునేవారు ఈనెల 16 అనగా గురువారం నుండి దరఖాస్తులు స్వీకరించబడమని చివరి తేదీ ఈ నెల 23 తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరించబడును తెలిపారు. రెండు మైనార్టీలలో ఒక మహిళకు మరియు రెండు సమాజసేవ మాజీ ప్రజా ప్రతినిధులు అయి ఉండి వారిలో ఒక మహిళకు కేటాయించినట్లు ఆయన తెలిపారు.